శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు
వార్త

శ్రీనివాస కళ్యాణోత్సవానికి సీఎంకు ఆహ్వానం

పాల్గొన్న ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి

కోవూరు, మార్చి 14 ప్రభాతవార్త : అమరావతిలోని వెంకటపాలెంలో ఉన్న వేంకటేశ్వరస్వామి వారికి శనివారం నిర్వహించనున్న కల్యాణోత్సవంలో పాల్గొనవలసిందిగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు శ్రీ నారా చంద్రబాబు నాయుడుకు తిరుమల తిరుపతి దేవస్థానం ఛైర్మన్ బి.ఆర్ నాయుడు, ఆలయ ఈవో శ్యామలరావు, జేఈఓ వెంకన్న చౌదరి, బోర్డు మెంబర్, కోవూరు ఎమ్మెల్యే శ్రీమతి వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి , ఇతర సభ్యులు ప్రత్యేకంగా ఆహ్వానించారు. శుక్రవారం సీఎం చంద్రబాబు నాయుడుని ఉండవల్లిలోని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా శనివారం వెంకటపాలంలోని శ్రీ వేంకటేశ్వర స్వామి దేవాలయంలో జరిగే శ్రీనివాస కళ్యాణోత్సవానికి సీఎంను ఆహ్వానించారు. ఈ మేరకు టిటిడి ఛైర్మన్ బి.ఆర్ నాయుడు, ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి ఆహ్వాన పత్రికను సీఎంకు అందజేశారు.

వైభవంగా రథోత్సవం

బిట్రగుంట మార్చి 14(ప్రభాతవార్త) : కొండ పెట్టుకుంటా నీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా శుక్రవారం రథోత్సవం అత్యంత వైభవంగా జరిగింది శ్రీదేవి భూదేవి సమేత శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం అనంతరం రథంలో కొండ బిట్రగుంట పాత బిట్రగుంట పురవీధుల్లో విహరించి భక్తులకు దర్శన భాగ్యం కలిగించారు రథోత్సవం సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా గట్టి పోలీస్ బందోబస్తు నిర్వహించారు కార్యక్రమంలో ఎమ్మెల్యే దగుమాటి వెంకటకృష్ణారెడ్డి,ఉభయ కర్తలు, పలువురు ప్రముఖులు పాల్గొన్నారు

క్రిటికల్ కేర్ యూనిట్ నిరుపేదలకు ఎంతో మేలు

- 30న ప్రజలకు అంకితం చేస్తాం

నెల్లూరు, మార్చి 14, ప్రభాతవార్త-వైద్యం నెల్లూరు రూరల్ నియోజకవర్గ పరిధిలోని ప్రభుత్వ ప్రధాన వైద్యశాలలో రూ.24కోట్లతో నిర్మిస్తున్న 50 పడకల క్రిటికల్ కేర్ యూనిట్ పనులను నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి శుక్రవారం పరిశీలించారు. ఈ క్రిటికల్ కేర్ యూనిట్ నెల్లూరు జిల్లాకే తలమానికమని శ్రీధర్‌రెడ్డి అన్నారు. అత్యంత ఆధునిక వసతులతో ఏర్పాటు చేస్తున్న క్రిటికల్ కేర్ యూనిట్ ప్రజలకు మేలు చేస్తుందని ఆయన తెలియజేశాడు. జులై 30వ తేదీ లోపల దీనిని పూర్తి చేసి, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్, జిల్లా మంత్రులు పొంగూరు నారాయణ, ఆనం రామనారాయణరెడ్డి, నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి చేతుల మీదుగా దీనిని ఘనంగా ప్రారంభించి ప్రజలకు అంకితం చేస్తామని ఎమ్మెల్యే వివరించారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు చేస్తున్న కృషికి ప్రజలందరి ఆశీస్సులు ఉండాలని ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి అకాంక్షించారు. ఆయనతో పాటు పలువురు టీడీపీ నాయకులు ఉన్నారు.

గవర్నర్‌ని కలిసిన విసి శ్రీనివాస రావు

వెంకటాచలం,మార్చి 14,ప్రభాతవార్త: విక్రమ సింహపురి యూనివర్శిటీ (వి.ఎస్.యు) నూతనంగా నియమితులైన వైస్ ఛాన్సలర్ ఆచార్య అల్లం శ్రీనివాసరావు గారు ఇటీవల ఆంధ్రప్రదేశ్ గవర్నర్ మరియు విశ్వవిద్యాలయాల అధిపతి సయ్యద్ అబ్దుల్ నజీర్ గారిని మర్యాదపూర్వకంగా కలిశారు.

ఉన్నత విద్య మండలి చైర్మన్‌ను కలుసుకున్నారు ఈ సమావేశంలో విశ్వవిద్యాలయ అభివృద్ధికి సంబంధించిన కీలక అంశాలు చర్చకు వచ్చాయి. ముఖ్యంగా విద్యా ప్రమాణాల పెంపు, పరిశోధనలకు ప్రోత్సాహం, విద్యార్థుల సౌకర్యాల అభివృద్ధి వంటి అంశాలపై ఆయన విశ్లేషణాత్మకంగా వివరించారు. అదనంగా, వర్సిటీ పరిపాలనలో పారదర్శకత తీసుకురావడం, విద్యార్థులకు మెరుగైన అవకాశాలను అందించేందుకు చేపట్టాల్సిన కార్యక్రమాలు గురించి చర్చించారు.గవర్నర్ గారు ఆచార్య అల్లం శ్రీనివాసరావు గారికి శుభాకాంక్షలు తెలియజేస్తూ, విశ్వవిద్యాలయ అభివృద్ధి కోసం అమలు చేయాల్సిన ప్రాధాన్యతాయుత చర్యలపై మార్గదర్శకాలు అందజేశారు. ఈ సమావేశంలో వర్సిటీ రిజిస్ట్రార్ డాక్టర్ కె. సునీత కూడా పాల్గొన్నారు.ఉన్నత విద్య మండలి చైర్మన్ ప్రొఫెసర్ కె. మధుమూర్తి గారిని మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సమావేశంలో విద్యా ప్రమాణాల మెరుగుదల, పరిశోధన ప్రోత్సాహం, విశ్వవిద్యాలయ అభివృద్ధికి సంబంధించిన ఇతర ముఖ్యాంశాలు చర్చించబడ్డాయి.ప్రొఫెసర్ మధుమూర్తి విక్రమ సింహపురి విశ్వవిద్యాలయ అభివృద్ధికి తన పూర్తి సహకారం అందిస్తానని హామీ ఇస్తూ, నూతన విద్యా విధానాల అమలు, విద్యార్థుల సంక్షేమ కార్యక్రమాలు, పరిశోధన వ్యాప్తికి అవసరమైన చర్యలపై సూచనలు అందజేశారు.

ఉపయోగంలోకి వచ్చిన హ్యాండ్ బోర్ - వార్తకు స్పందన

కోవూరు, మార్చి 14 ప్రభాతవార్త : కోవూరు మండలంలోని గంగవరం పంచాయతీ ప్రధాన రహదారి సమీపంలో పిచ్చి చెట్ల మధ్య హ్యాండ్ బోర్ విషయమై ఈ నెల 11వ తేదిన ఈ హ్యాండ్ బోర్‌ను ఉపయోగంలోకి తీసుకురారా అనే శీర్షికన ప్రచురితమైన కథనానికి గ్రామ సర్పంచ్ లక్ష్మీకుమారి స్పందించారు. ఈ మేరకు యుద్ధప్రాతిపదికన బోరు చుట్టూ శుభ్రం చేసి దానిని వాడుకలోకి తెచ్చారు. ఇందుకు ఆ ప్రాంత గ్రామస్తులు సర్పంచ్‌ను, కార్యదర్శిని ప్రత్యేకంగా అభినందించారు.

సోమశిల నీటిమట్టం

అనంతసాగరం, మార్చి 14, ప్రభాత వార్త : మండలంలోని సోమశిల జలాశయానికి ఎగువ ప్రాంతాల నుంచి శుక్రవారం సాయంత్రానికి 0 క్యూసెక్కుల వంతున వరద ప్రవాహం నమోదైంది. జలాశయం పూర్తిసామర్థ్యం 78 టిఎంసిలు కాగా ప్రస్తుతం జలాశయం లో 55.697టిఎంసిల నీరు నిల్వ ఉంది. ఎస్ఎఫ్‌సికి 350, ఎన్ఎఫ్‌సికి 400, పెన్నా డెల్టాకు 650, కండలేరు వరద కాలువకు200 క్యూసెక్కులు వంతున నీటిని విడుదల చేస్తున్నారు. ప్రస్తుతం 97.329 మీటర్ల మేర నీటిమట్టం నమోదైందని జలాశయం అధికారులు తెలిపారు.

బిట్రగుంట ఆలయ అభివృద్ధికి సంపూర్ణ సహకారం రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి



బిట్రగుంట, మార్చి 14 (ప్రభాతవార్త) : జిల్లాలో ఎంతో ప్రసిద్ధి చెందిన కొండ బిట్రగుంట శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా శుక్రవారం కల్యాణోత్సవాన్ని కమనీయంగా నిర్వహించారు. స్వామివారి దివ్య కళ్యాణ మహోత్సవాన్ని మంత్రి ఆనం రామనారాయణరెడ్డి సమక్షంలో వేద పండితులు కన్నుల పండువగా నిర్వహించగా, వేల సంఖ్యలో విచ్చేసిన భక్తులు స్వామి వారి కళ్యాణాన్ని కన్నులారా వీక్షించారు. గోవింద నామస్మరణలతో కొండ బిట్రగుంట మారుమోగింది. తొలుత శాసన మండలి సభ్యులు బీద రవిచంద్ర, కావలి శాసన సభ్యులు దగుమాటి వెంకట కృష్ణారెడ్డితో కలిసి రాష్ట్ర ప్రభుత్వం తరపున ప్రభుత్వ లాంఛనాలతో స్వామి, అమ్మవార్లకు మంత్రి ఆనం రామనారాయణరెడ్డి పట్టు వస్త్రములు సమర్పించారు. అంతరం అశేష భక్తజనంతో కలిసి శ్రీదేవి భూదేవి సమేత శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి వారి దివ్య కల్యాణ మహోత్సవ వేదుకలోని అద్భుతమైన ప్రతి ఘట్టాన్ని కూడా వేద పండితులు భక్తులకు సాక్షాత్కరింపచేయగా, మంత్రి భక్తిశ్రద్ధలతో వీక్షించారు. కళ్యాణోత్సవం అనంతరం స్వామి, అమ్మవారిని మంత్రి,ఎమ్మెల్సీ, ఎమ్మెల్యేలు దర్శించుకున్నారు. అనంతరం వేద పండితులు వేద ఆశీర్వచనాలతో ఘనంగా సత్కరించి ప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి ఆలయ అభివృద్ధికి ఎల్లప్పుడూ దేవాదాయ శాఖ తరపున సంపూర్ణ సహకారం అందిస్తామని తెలిపారు. కొండ బిట్రగుంట ప్రసన్న వెంకటేశ్వర స్వామిని దేవాదాయ శాఖ మంత్రిగా మూడోసారి దర్శించుకోవడం, బ్రహ్మోత్సవాల్లో పాల్గొనడం అదృష్టం, పూర్వజన్మ సుకృతంగా చెప్పారు. కొండ బిట్రగుంట ఆలయ అభివృద్ధికి ఎమ్మెల్సీ బీద రవిచంద్ర, ఎమ్మెల్యే కృష్ణారెడ్డి ఎంతో కృషి చేస్తున్నారని, వారికి దేవాదాయ శాఖ తరపున బిట్రగుంట ఆలయ పరిధిలో ఏ అభివృద్ధి కార్యక్రమానికైనా అన్నివిధాల సహకారం అందిస్తామని చెప్పారు. 12.50 కోట్ల రూపాయలతో ఎమ్మెల్యే కృష్ణారెడ్డి ఆలయ అభివృద్ధి కార్యక్రమాలకి శ్రీకారం చుట్టారని, అన్ని పనులు కూడా టెండర్లు పూర్తయి మొదలవుతున్నట్లు చెప్పారు. ఆలయ ప్రాంగణంలో కళ్యాణ మండపం, ఈవో కార్యాలయం, విశ్రాంతి గదుల నిర్మాణానికి నిధులు మంజూరు చేస్తామని చెప్పారు. తిరుమల తరువాత దక్షిణాదిన బిట్రగుంట క్షేత్రము అత్యంత ప్రసిద్ధి చెందినదని, ఆలయాన్ని మరింత అభివృద్ధి చేసి భక్తులకు మెరుగైన సేవలు అందిస్తామని ఈ సందర్భంగా మంత్రి చెప్పారు. శాసనమండలి సభ్యులు బీద రవి చంద్ర మాట్లాడుతూ 27 సంవత్సరాల క్రితం 2 లక్షల రూపాయ లతో శిధిలావస్థ లో ఉన్న ఆల యంలో అభివృ ద్ధి పనులు ప్రా రంభించా మని చెప్పారు. ఆనాటి నుంచి నేటి వరకు కూడా ప్రభుత్వాల సహకారంతో బిట్రగుంట ఆలయ అభివృద్ధికి కృషి చేస్తున్నట్లు చెప్పారు. కావలి ఎమ్మెల్యేగా కృష్ణారెడ్డి ఎన్నికైనప్పటి నుంచి ఆలయ అభివృద్ధికి నిరంతరం ఆలోచన చేస్తూ అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టినట్లు చెప్పారు. దేవాదాయ శాఖ మంత్రిగా ఆనం రామనారాయణ రెడ్డి గారి సారధ్యంలో ఒక మాస్టర్ ప్లాన్ ప్రకారం ఆలయాన్ని అభివృద్ధి చేసే కార్యక్రమాల్లో తాను కూడా భాగస్వామ్యం కావడం భగవదనుగ్రహంగా భావిస్తున్నట్లు బీద రవిచంద్ర చెప్పారు. 2028 బ్రహ్మోత్సవాల నాటికి ఆలయంలో శాశ్వతంగా అభివృద్ధి పనులు పూర్తి చేస్తామని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. కావలి శాసనసభ్యులు దగ్గుబాటి వెంకట కృష్ణారెడ్డి మాట్లాడుతూ తన గురుతుల్యులు, దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారా యణ రెడ్డి తో కలిసి బ్రహ్మోత్స వాల్లో పాల్గొన డం, మొదటిసా రిగా ఒక దేవాదా యశాఖ మంత్రి బిట్రగుం ట వెంకటేశ్వర స్వామి బ్రహ్మో త్స వాలకు విచ్చేయడం చాలా సంతోషం గా ఉందని చెప్పారు. రూ. 1.85 కోట్లతో ఆలయానికి కాంపౌండ్ వాల్, 2.65 కోట్ల టిటి డి నిధులతో గాలిగోపురం నిర్మాణ పనులు త్వరలోనే మొదలుపెట్టనున్నట్లు చెప్పారు. కళ్యాణ కట్ట, కళ్యాణ మండపం, అన్నదాన సత్రం నిర్మాణాలు మొదలైన ఆలయ అభివృద్ధి పనులకు పెద్ద ఎత్తున దాతలు ముందుకొ స్తున్నారని, వారందరి సహాయ సహకారాలతో, దేవాదాయ శాఖ నిధులతో బిట్రగుంట ఆలయాన్ని సంపూర్ణంగా అభివృద్ధి చేయనున్నట్లు కృష్ణారెడ్డి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో దేవాదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ జనార్దన్ రెడ్డి, ఈవో అరవ రాధాకృష్ణ, దేవాదాయ శాఖ అధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

సైదాపురం కేంద్రంగా అక్రమ ఖనిజం రవాణా : కన్నెత్తిచూడని అధికారులు

సైదాపురం, మార్చి 14, ప్రభాతవార్త మండల కేంద్రమైన సైదాపురం కేంద్రంగా విచ్చలవిడిగా అక్రమ తెల్లరాయి ఖనిజం రవాణా జరుగుతుంది. సంబంధిత అధికారులకు తెలిసిన కనీసం అటువైపు కన్నెత్తిచూడకపోవడంతో అక్రమార్కులు రెచ్చిపోతూ పట్టపగలే ప్రభుత్వ భూములు, యార్డుల్లో ఉంచిన ఖనిజాన్ని లారీల్లో తరలించేందుకు అనుకూలంగా బ్యాగుల్లో చేరుస్తూ తెల్లరాయిని గ్రేడింగ్ చేస్తున్నారు. ఈ విషయాన్ని స్థానిక ప్రజలు పలుమార్లు రెవెన్యూ, మైనింగ్, పోలీసు అధికారులకు సమాచారం ఇచ్చినా కనీసం పట్టించుకోకపోవడంతో అక్రమార్కులు బరితెగిస్తున్నారు. మండలంలోని సైదాపురం, ఊటుకూరు, చాగణం, జోగిపల్లి, మొలకలపూండ్ల, అనంతమడుగు, గంగదేవిపల్లి ప్రాంతాల్లో ఉన్న ప్రభుత్వ భూముల్లో, యార్డుల్లో తెల్లరాయి అక్రమ నిల్వలు ఉన్నాయి. వాటిని తరలించేందుకు రాత్రి వేళలు, సెలవు రోజుల్లో అక్రమార్కులు అనుకూలంగా వివిధ మార్గాల్లో తరలిస్తూ ప్రభుత్వానికి రూపాయి కూడా రాయితీ చెల్లించకుండా లక్షలు దోచుకుంటున్నారు. ముఖ్యంగా సైదాపురం గ్రామ సమీపంలో ఉన్న ఓ ఫౌడర్ ఫ్యాక్టరీని కేంద్రంగా చేసుకుని ఆ ఫ్యాక్టరీలో అక్రమ ఖనిజం నిల్వ ఉంచి అధికారుల కనుసన్నల్లోనే యధేచ్ఛగా ఖనిజం బయట ప్రాంతానికి తరలిస్తున్నారు. అలాగే సైదాపురం ఆరోగ్యం కేంద్రం వెనుకభాగాన ఉన్న పాత మందుకొట్టు సమీపంలో ఉన్న అనుమతులు సరిగ్గా లేని ఓ యార్డు నుంచి కూడా ప్రతి ఓజు ఖనిజం తరలిస్తున్నారు. పట్టపగలే అక్రమార్కులు బరితెగిస్తూ ఖనిజం రవాణా చేస్తున్నా అధికారులు మాత్రం కన్నెత్తి చూడకపోవడంతో పలు ఆరోపణలు వినిపిస్తున్నాయి. శుక్రవారం సైదాపురం ఆసుపత్రి వెనుక ప్రాంతంలో నిల్వ ఉంచిన ఖనిజాన్ని తరలించేందుకు సిద్ధం చేశారు. ఎటువంటి రాయితీలు ప్రభుత్వానికి చెల్లించకుండా ప్రభుత్వ నిబంధనలు అతిక్రమిస్తూ అక్రమంగా తెల్లరాయి తరలిస్తున్న అక్రమార్కులపై అధికారులు ఇప్పటికైనా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

తాళాలు వేసిన ఇళ్లే టార్గెట్

రెండు ఇళ్లల్లో చోరీకి యత్నం

కోవూరులో ఇదీ సంగతి



కోవూరు, మార్చి 14 ప్రభాతవార్త : తాళాలు వేసి వేరే ఊరికి వెళ్లారా ఇక మీ పని అంతే.. తాళాలు వేసి సుదూర ప్రాంతాలకు వెళ్లిన ఇళ్లనే టార్గెట్ చేస్తూ దొంగతనాలకు పాల్పడుతున్నారు. ఒకవైపు పోలీసులు ఇంటికి తాళం వేసి బయటకు వెళ్లే సమయంలో తప్పనిసరిగా సమీపంలో ఉన్న పోలీస్‌స్టేషన్‌కు సమాచారం ఇవ్వాలని చెప్పినా ఎవరూ కూడ ఆశించిన మేర స్పందించడం లేదు. ఫలితంగా దొంగతనాలు జరుగుతూనే ఉన్నాయి. తాజాగా గురువారం రాత్రి కోవూరులోని ప్రభుత్వ ఆస్పత్రి సమీపంలో రిటైర్డ్ ఉపాధ్యాయుడు వరప్రసాద్ ఇళ్లు, బ్రహ్మదేవి లక్ష్మి ఇళ్లను గుర్తు తెలియని దొంగలు టార్గెట్ చేశారు. ఈ రెండు ఇళ్లల్లో గత నెల రోజులుగా విజయవాడ, హైదరాబాద్‌లో ఈ ఇంటి యజమాని ఉంటున్నారు. దీనిని గుర్తించిన గుర్తు తెలియని దొంగలు రెండు ఇళ్లల్లో తాళాలు పగలకొట్టి బెడ్‌రూమ్‌లో ఉన్న వస్తువులను చిందరవందరగా చేశారు. అయితే వారికి ఈ రెండు ఇళ్లల్లో నగదు, నగలు దొరకకపోవడం గమనార్హం. రిటైర్డ్ టీచర్ వరప్రసాద్ ఇంట్లో మాత్రం రూ. 5 వేలు నగదు చోరీకి గురైంది. చోరీకి వచ్చిన ఈ గుర్తు తెలియని దొంగలు ఇద్దరు స్కూటీలో వచ్చినట్లు సీసీ కెమెరాలో కనిపిస్తోంది,. వీరు వెళ్తూ వెళ్తూ ఆ ప్రాంతంలో పార్క్ చేసి ఉన్న మోటార్ సైకిల్ హ్యాండ్ లాక్ పగలకొట్టి త్కరించుకుపోయారు. ఈ మేరకు బాధితులు శుక్రవారం పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ మేరకు సంఘటనా స్థలాన్ని ట్రైనీ డీఎస్పీ శివప్రియ పరిశీలన చేపట్టారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఈ సందర్భంగా ఆమె పేర్కొన్నారు.

ఛలో కనియంపాడును విజయవంతం చేద్దాం

అగ్రిగోల్డ్ ఆస్తులని పరిరక్షించుకుందాం

ఉదయగిరి, మార్చి 14, ప్రభాతవార్త శనివారం జరగబోవు ఛలో కనియంపాడును జయప్రదం చేయాలని పిలుపు ఉదయం 10గంటలకు ఉదయగిరి నియోజకవర్గం వైసీపీ ఇన్‌ఛార్జీ మేకపాటి రాజగోపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో వరికుంటపాడు మండలం కనియంపాడు గ్రామంలో అక్రమ నరికివేతకు గురైన జామాయిల్ భూములను పరిశీలన కార్యక్రమంలో పాల్గొననున్న మాజీ మంత్రి జిల్లా అధ్యక్షుడు కాకాణి గోవర్ధన్‌రెడ్డి ఎంఎల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి మేరుగ మురళీధర్ తదితరులు భూములను పరిశీలించి అక్రమంగా జామాయిల్ ఇతర కలపని తస్కరించిన వారిపై తగు చర్యలు తీసుకోవాలని స్థానిక తహశీల్దార్ సంబంధిత అధికారులకు వినతిపత్రం అందించనున్న నేతలు. అనంతరం వరికుంటపాడులో మండల వైసీపీ నాయకులు, కార్యకర్తల సమావేశంలో కాకాణి గోవర్ధన్‌రెడ్డి మేకపాటి రాజగోపాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు. కావున ఈ కార్యక్రమానికి నియోజకవర్గంలోని ముఖ్య నాయకులు, జడ్పీటీసీలు, ఎంపీటీసీలు, ఎంపీపీలు, సర్పంచ్‌లు, అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు పాల్గొని జయప్రదం చేయాలని ఉదయగిరి నియోజకవర్గం వైఎస్సార్‌సీపీ ఇన్‌ఛార్జీ మేకపాటి రాజగోపాల్‌రెడ్డి కోరారు.

కాకాణి భాష మార్చుకో

వెంకటాచలం,మార్చి 14,ప్రభాతవార్త: మా నాయకుడు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి పై నోటికి వచ్చినట్లు మాట్లాడితే సహించేది లేదని వెంకటాచలం మండల ఎస్సీ సెల్ నాయకులు తీవ్ర స్థాయిలో కాకాణి పై విర్చుక పడ్డారు.శుక్రవవారం వెంకటాచలం విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు.ప్రజా నాయకుడు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డిపై కాకాణి గోవర్ధన్ రెడ్డి వాడుతున్న బజారు భాషను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు.ప్రజాస్వామ్యంలో హుందా రాజకీయాలు ఉండాలి కానీ ఓటమి ఫ్రస్టేషన్ తో నోటికొచ్చినట్టు మాట్లాడటం దుర్మార్గం.జెడ్పీ చైర్మన్, ఎమ్మెల్యేతో పాటు మంత్రి పదవి వెలగబెట్టిన వ్యక్తి మాట్లాడే భాష ఇదా..అని ప్రజలు ప్రశ్నించుకుంటున్నారు.సర్వేపల్లి చరిత్రలో గ్రావిల్,ఇసుక,భూ ఆక్రమణలు దళితులపై అక్రమ కేసులు ఎన్నడూ చూడలేదన్నారు.మా నాయకుడిపై 18 అక్రమ కేసులు బనాయించింది ఆదారాలతో సహా నిరూపిస్తామన్నాడు.కాకాణి మాట్లాడిన భాష పై మండలం లోని ఎస్సీ సెల్ నాయకులు వెంకటాచలం పోలీసులకు ఫిర్యాదు చేశారు.ఇకనైన కాకాణి భాష మార్చుకోకపోతే తవ్ర పరిణామాలు తప్పవని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ నాయకులు దాసరి చక్రదర్, సుబ్బరాయుడు,వెంకటేష్,శ్రీకాంత్ మండలంలోని ఎస్సీ సెల్ నాయకులు పాల్గొన్నారు.

బీజేపీ మండల సమావేశం

ఇందుకూరుపేట, మార్చి 14, ప్రభాతవార్త : ఇందుకూరుపేట మండలంలోని మండల అధ్యక్షులు కైలాసం శ్రీనివాసులురెడ్డి అధ్యక్షతన బీజేపీ మండల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా భాస్కర్ గౌడ్ విచ్చేశారు. ఈ కార్యక్రమంలో రామలింగయ్య స్వామి, సీహెచ్ గాంధీ, చేవూరు వెంకటరావు, అవినాష్‌రెడ్డి, రామ్‌మోహన్‌రెడ్డి, రఘురాంరెడ్డి, శివప్రసాద్, నెల్లూరు శ్రీనివాసులు, లలిత,కిషోర్, గుమ్మడి పరందామయ్యశరత్,వెంకట శేషయ్య, మహేష్, రాంబాబు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వింజమూరులో హోలీ హేళ ఆనంద డోల

వింజమూరు, మార్చి 14, ప్రభాతవార్త : వసంత రుతు శోభకు వర్ణమయంగా స్వాగతం పలికే రసరమ్యమైన రంగుల పండుగ హోలీ ప్రకృతిలో వెల్లువెత్తే వర్ణ వైచిత్రిక సంకేతంగా ఈ మనోజ్ఞమైన వేడుకగా హోళీ నిర్వహించుకుంటారు. జీవితం అంటే ఎన్నో సంఘటనలు సందర్భాల కదంబం ప్రతి అంశానికి ఒక్కో రంగును ఆపాదిస్తే జీవనం హరివిల్లు అవుతుంది. భారతీయ సంస్కృతిలో ప్రత్యేక స్థానం కలిగిన హోలీ పండుగ రంగుల పండుగే కాకుండా సామాజిక ఐక్యత ఆనందం సంప్రదాయాలను వ్యక్తపరిచే పండుగగా హోలీ నిలుస్తుంది. వింజమూరులో హోలీ పండుగను చిన్నా పెద్ద తేడా లేకుండా ప్రతి ఒక్కరూ రంగులు చల్లుకుంటూ కేరింతలు కొడుతూ ఆనంద ఉత్సాహాలతో జరుపుకున్నారు. చెడుపై మంచి సాధించే విజయం గుర్తుగా జరుపుకునే పండుగలలో ముఖ్యమైన పండుగ హోలీ. హోలీ అంటే రంగు రంగురంగుల పండుగ పట్టణంలో ఆనంద కేలి రంగుల హోలీను ముఖ్యంగా రాజస్థాన్ నుండి వింజమూరులో స్థిరపడిన అనేక మంది యువత హోలీ రోజున రంగుల పూనుకోవడంతో బంధుత్వాలు స్నేహాలు మరింత దగ్గరగా చేస్తుందని హిందూ పురాణాలలో ప్రకారం కృష్ణుడు గోపికలతో కలిసి బృందావనంలో పువ్వులు రంగులు ఈ ఉత్సవాన్ని జరుపుకున్నట్లు పెద్దలు చెబుతారు. ఇలా రంగులు పూలు ఒకరిపై ఒకరు చల్లుకోవడం స్నేహబంధాలు విస్తరిస్తాయి. సౌభాగ్యాలు పెరుగుతాయని వారి నమ్మకం అందులో భాగంగానే రంగురంగులతో హోలీ వేడుకలను నిర్వహించారు. సామరస్య జీవన సంగుతానికి ఆధ్యాత్మిక చైతన్యానికి సాంప్రదాయ ప్రభావానికి ప్రతీక హోలీ వేడు.

ఎంపిటిసి మృతికి సంతాపం

బిట్రగుంట మార్చి 14 ప్రభాతవార్త : బోగోలు మండలం జక్కెపల్లి గూడూరు ఎంపిటిసి సాధనల మాధవ అకాల మృతికి మండల వైసిపి కన్వీనర్ మద్దిబోయిన వీరరఘు యాదవ్ తీవ్ర సంతాపం వ్యక్తం చేసారు. మాధవ కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుబూతిని తెలియజేసారు.. గత మూడు రోజులక్రితం పాము కాటుకు గురియి చెన్నై లో చికిత్స పొందుతూమాధవ మృతి చెందడం తెలిసిందే. ఈయన గతంలో ఎబి కండ్రిక కు సర్పంచ్ గా పని చేశారు.

నేటితో ముగియనున్న బ్రహ్మోత్సవాలు

బిట్రగుంట మార్చి 14 ప్రభాతవార్త : బోగోలు మండలం కొండబిట్రగుంట శ్రీప్రసన్నవేంకటేశ్వరస్వామి వార్షిక బ్రహ్మో త్సవాలు శనివారం రాత్రికి ఏకాంతసేవ తో ముగియనున్నాయి. గత వారం రోజులనుండి వార్షిక బ్రహ్మోత్స వాలు జరుగుతుం డడంతెలిసిందే.

లుంబిని విద్యాలయంలో ఘనంగా సరస్వతీ పూజ

చేజర్ల మార్చి 14 ప్రభాతవార్త : చేజర్ల మండలంలోని బొడిగుడిపాడు గ్రామ సమీపంలో ఉన్న లుంబిని ఇంగ్లీషు మీడియం విద్యాలయంలో శుక్రవారం సరస్వతీ పూజా వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పదొవ తరగతి పరీక్షలు సమీపిస్తున్న నేపద్యంలో విద్యార్థులు సరస్వతీ పూజా కార్యక్రమం చేపట్టారు. పాఠశాల కరస్పాండెంట్ బి .రామయ్య దంపతులు సరస్వతీ పూజా కార్యక్రమంలో విద్యార్థులతోపాటు పాల్గొన్నారు. అనంతరం రామయ్య మాట్లాడుతు విద్యార్థులు చదివినంత గుర్తుంచుకొని పరీక్షలో ఉత్తమ ర్యాంకు సాధించాలని తెలిపారు. పరీక్షలు సమీపిస్తుండడంతో విద్యార్థులు ఎలాంటి భయాందోళనకు గురి కాకుండా ఆత్మ విశ్వాసంతో పరీక్షలు బాగా రాసి మంచి మార్కులతో ఉత్తమ ఫలితాలు సాధించాలని విద్యార్థులందరినీ ఆశీర్వదించారు. అలాగే విద్యార్థులందరికి హాల్ టికెట్లు అందజేశారు. కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ బి రమేష్ ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

సాంఘిక సంక్షేమ శాఖ అధికారులకు రాష్ట్ర సమాచార కమిషన్ నోటీస్ కొప్పాల రఘు

నెల్లూరు సిటీ, మార్చి 14, ప్రభాతవార్త : నెల్లూరు జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ అప్పటి ఇన్చార్జి డిప్యూటీ డైరెక్టర్ అధికారిపై ప్రముఖ తెలుగు దినపత్రిక జిల్లా ఎడిషన్‌లో ప్రచురించబడిన వార్తపై అప్పటి ఇన్చార్జి అధికా రి జిల్లా కలెక్టర్ పర్మిషన్ లేకుండానే పత్రిక బ్రాంచ్ మేనేజర్, స్టాఫ్ రిపోర్టర్ పై తన వ్యక్తిగత అధికార దుర్వినియోగానికి పాల్పడుతూ నోటీస్ జారీ చేసిన విషయంలో కేసులు ఉన్న ఎస్సీ/ఎస్టీ నాయకులు అని సంబోధించిన విషయంపై దళిత నాయకులు కొప్పాల రఘు సాంఘిక సంక్షేమ శాఖ కార్యాలయం వారికి క్రిమినల్ కేసులు కలిగియున్న ఎస్సీ/ఎస్టీ నాయకుల వివరాలు తెలపగలరని రాతపూర్వకంగా కోరుతూ తేదీ 24.01.2024 సమాచార హక్కు చట్టం కింద దరఖాస్తు చేయడం జరిగిందని తెలిపారు. ఈ విషయంపై ఎలాంటి సమాచారం ఇవ్వకపోవడం పట్ల రాష్ట్ర సమాచార కమిషన్ వారికి ఫిర్యాదు చేయడంతో జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ అధికారులకు ఈ నెల 11న విచారణ తాఖీదు జారీ చేశారన్నారు. ఏప్రిల్ 4న రాష్ట్ర సమాచార కమిషన్ మంగళగిరి కార్యాలయానికి హాజరుకావాలని నోటీసులో పేర్కొనడం జరిగిందని కొప్పాల రఘు తెలిపారు.

మానసిక ఒత్తిడిని వదిలిపెట్టాలి

కోవూరు, మార్చి 14 ప్రభాతవార్త : పదవ తరగతి అనేది విద్యార్థి జీవితంలో పునాది వంటిదని పరీక్షలు రాసే సమయంలో మానసిక ఒత్తిడి, ఆందోళన వదిలి వేయాలని ప్రధానోపాధ్యాయులు రాధారాణి సూచించారు. కోవూరు మండలం ఇనమడుగు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం సెలవు దినం అయినా పదవ తరగతి విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సోమవారం నిర్వహించే పదవ తరగతి పరీక్షలకు ప్రతి విద్యార్థి సంసిద్ధత కావాలన్నారు. ఎటువంటి ఆందోళన లేకుండా ప్రశాంతమైన వాతావరణంలో పరీక్షలకు తయారు కావాలన్నారు. పరీక్షలకు ఇచ్చిన సమయాన్ని పూర్తిగా ఆకళింపు చేసుకుని ప్రశ్నాపత్రాన్ని ఒకటికి రెండు సార్లు చదివి మనకు ఏ ప్రశ్నలకు అయితే జవాబులు పూర్తిగా వస్తాయో అటువంటి వాటిని తప్పకుండా రాయాలన్నారు. ఇష్టపడి చదివితే తప్పక మంచి ఫలితాలు వస్తాయని ఈ సందర్భంగా ఆమె సూచించారు. అనంతరం విద్యార్థులకు హాల్ టిక్కెట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సబ్జెక్ట్ ఉపాధ్యాయులు ఉన్నారు.

సత్యయుగం నుండి జరుపుకుంటున్న హోలీ

నెల్లూరు, మార్చి 14 ప్రభాతవార్త : పండుగను హిందూ పంచాంగం ప్రకారం పాల్గొనమాసంలో పౌర్ణమి రోజున వచ్చే ఈ హోలీ పండుగను బుజబుజనెల్లూరులోని "ఆర్టీసీ కాలనీ" లో అత్యంత సంబరంగా జరు పుకొని చిన్నారుల నుండి పెద్దవారు వరకు రంగులతో తడిచి ముద్దయ్యారు. ఆర్టీసీ కాలనీ లోని చిన్నారుల సమూహంతో ప్రతి ఇంటికి వెళ్లి రంగులతో హంగామా చేస్తూ హోలీని సంబరంగా జరుపుకున్నారు. ఇందులో ఆర్టీసీ కాలనీ ఐక్య వేదిక సభ్యులు ఈశ్వరన్, మురళి, కృష్ణ కిషోర్, శ్రీ లక్షి మ్మ, లక్షి మ్మప్రియ, డింకు, రక్షిత, స్పందన, మనస్విని. నేహ మొదలైన వారు పాల్గొన్నారని"ఆర్టీసీ కాలనీ ఐక్యవేదిక" సెక్రటరీ, గుంటి కృష్ణ కిషోర్ తెలియజేసారు .

ఉదయగిరిలో ప్రజా చైతన్య యాత్ర ప్రారంభం

ఉదయగిరి, మార్చి 14, ప్రభాతవార్త : మండల కేంద్రమైన ఉదయగిరిలోని స్థానిక బస్టాండ్ సెంటర్ నందు సీపీఎం ఆధ్వర్యంలో ప్రజా చైతన్య యాత్ర ప్రారంభమైంది. ఈ సందర్భంగా ఆ పార్టీ నాయకులు కాకు వెంకయ్య మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి పది నెలలు కావస్తున్న ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చలేదన్నారు. వెలిగొండ సీతారాంసాగర్ పెద్దిరెడ్డిపల్లి రిజర్వాయర్లకు నిధులు కేటాయించి వెంటనే పూర్తి చేయాలని వారు డిమాండ్ చేశారు. శాశ్వత కరువు నివారణకు వలసల నివారణకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే కరువు ప్రాంతమైన ఉదయగిరి నియోజకవర్గంలో 250 రోజులు ఉపాధి హామీ పనులు కల్పించాలని రోజుకు 600 రూపాయలు వేతనం ఇవ్వాలని వెలుగొండ ప్రాజెక్టు పూర్తి చేసేందుకు అవసరమైన నిధులు కేటాయించాలని పెద్దిరెడ్డి రిజర్వాయర్ పూర్తి చేయాలని గండిపాలెం రిజర్వాయర్ మర్రిఓట్ల వాగు స్వామి చెరువుల మరమ్మత్తులు చేయించి ఆధునీకరించాలని ఉదయగిరి నియోజకవర్గం శాశ్వత కరువు నుండి కాపాడేందుకు ఎన్టీ రామారావుగా మంజూరు చేసిన సీతారాం సాగర్ నిర్మాణం చేపట్టాలని వ్యవసాయానికి బోర్లు అంతర్గత బోర్లు వేసుకుంటామని కోరిన రైతులు ప్రభుత్వమే ఉచితంగా బోర్లు వేయాలని ఉదయగిరి బనగానపల్లి ఘాట్ రోడ్డు నిర్మాణం చేయాలని నందవరం, ఉదయగిరి రోడ్డును డబల్ రోడ్డుగా చేయాలని ఉదయగిరి సీతారాంపురం వరికుంటపాడు మండలాలకు సోమశిల నుండి తాగునీటిని పైపులైన్ ద్వారా అందించాలని డిమాండ్ చేశారు. జూనియర్, డిగ్రీ కాలేజీలకు ప్రభుత్వ హాస్టల్ ఏర్పాటు చేయాలని అన్నారు. రెవెన్యూ రికార్డులు సక్రమంగా లేవని వన్ బిలు ఇవ్వకుండా నిషేధిత భూముల పేర్లతో తిప్పుకుంటున్నారని ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని కోరారు. సీపీఎం నాయకులు కోడి రమణయ్య, నాయబ్ ఫరీద్, రైతు సంఘం నాయకులు, పాల్గొన్నారు.

గంగమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవాలు ప్రారంభం

ఉదయగిరి, మార్చి 14, ప్రభాతవార్త : ఉదయగిరి మండల పరిధిలోని గండిపాలెం జలాశయ సమీపంలో నూతనంగా నిర్మించిన పోతురాజు సమేత గంగమ్మ తల్లి నూతన విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవాలు శుక్రవారం వైభవంగా ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా వేద పండితులు గణపతి పూజ పుణ్యాహ వచనం కలశ స్థాపన కంకణ పూజ యాగశాల ప్రవేశం ప్రతిష్ఠ విగ్రహాలకు పంచామృత అభిషేకాలు నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని పూజా కార్యక్రమంలో పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించి దైవదర్శనం చేసుకున్నారు.

15నబీసీ కులాల చేతి వృత్తి పని వాళ్లకు సమావేశం

ఉదయగిరి, మార్చి 14, ప్రభాతవార్త : మండల కేంద్రమైన ఉదయగిరిలోని ఎంపీడీఓ కార్యాలయం ఆవరణంలో గల శ్రీ శక్తి భవనం నందు బీసీ కులాల వాళ్లకు సమావేశం నిర్వహించబడుతుందని ఈ సమావేశం నందు మేదర సాకలి మంగలి కంసలి లాంటి తదితర చేతి వృత్తుల వారికి సమావేశం నిర్వహించి 2025- 26 సంవత్సరానికి గాను ఆదరణ-3 కింద అవసరమగు పనిముట్లు గురించి చర్చించి ఆ వివరాలను ప్రభుత్వంకు పంపడం జరుగుతుందని ఆ సమావేశం నందు తెలుపుతామని ఆయన అన్నారు.

ఘనంగా జనసేన ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

మనుబోలు మార్చి 14 ప్రభాతవార్త : మండలకేంద్రమైన మనుబోలులో జనసేన 12 వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు మండలాధ్యక్షులు పెనుబాక ప్రసాద్ ఆద్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా మనుబోలు జాతీయ రహదారి సర్కిల్ వద్ద నుండి వీరభద్రస్వామి గుడి వరకు బైకు ర్యాలీ నిర్వహించారు.అనంతరం వీరభద్రుడికి ప్రత్యేక పూజలు చేశారు. మనుబోలు బిట్ 1లో నూతనంగా జెండాను ఆవిష్కరించారు. కేక్ కట్ చేసి అందరికి పంచిపెట్టారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొన్న జనసేన వీర మహిళ విభాగం నుండి వాణి భవానీ మాట్లాడుతు రాష్ట్రంలో గత ఎన్నికల్లో 21 సీట్లు పోటీ చేసి 21 సీట్లు గెలిచిన ఘనత మా అధ్యక్షులు ఒక్క పవన్ కళ్యాణ్‌కి దక్కిందని అన్నారు. మనుబోలులో నూతనంగా జెండాను ఆవిష్కరించడం శుభ పరిణామం అన్నారు.పవన్ కళ్యాణ్ బాటలో ప్రతి జనసైనికుడు నడవడం జరుగుతుందని అన్నారు. మండల అద్యాక్షులు పెనుబాక ప్రసాద్ మాట్లాడుతు జిల్లానాయకులు అజయ్‌కుమార్ సర్వేపల్లి ఇంచార్జి బొబ్బేపల్లి సురేష్‌నాయుడు ఆదేశాల మేరకు మనుబోలులో జనసేన ఆవిర్భావ దినత్సోవం ఘనంగా నిర్వహించారు. పార్టీ ఆవిర్భావం నుండి పవన్ కళ్యాణ్ ప్రశ్నించే ధైర్యాన్ని పోరాడే తత్వాన్ని మా అధినేత మాకు ఇచ్చారని అన్నారు. ఎంతో కష్టపడి గత 12 ఏళ్ళుగా పార్టీని సొంత ఖర్చులతో నడపడమే కాకుండా జనసైనికులకు దిశా నిర్దేశం చేస్తు రెండు ఎంపి సీట్లు 21 ఎమ్మెల్యే సీట్లు గెలిచి తన మంత్రిత్వశాఖ ద్వారా గ్రామాల్లో సిసిరోడ్డుతోపాటు ఎన్నో అభివృద్ధి పనులు చేస్తున్నారని అన్నారు. ఏవిపత్తు వచ్చిన రెండు తెలుగు రాష్ట్రాలలో తమ వంతు ఆర్థిక సహాయం అందిస్తు ఆయనకంటు ప్రత్యేక స్థానం సంపాదించుకున్నారని అన్నారు. రాబోయే రోజుల్లో జనసేన ఒక శక్తిగా మారడం ఖాయమని అన్నారు. ఈకార్యక్రమంలో జనసేన పార్టీనాయకులు ఎస్‌కె జాకీర్, ఖాదర్‌వల్లి,కె.శ్రీకాంత్, సురేష్, రవితేజా, జలీల్‌బాషా, మల్లి , మండలంలోని పలు గ్రామాల జనసైనికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

రేపటి నుంచి ఒంటిపూట బడులు ప్రారంభం

ఉదయగిరి, మార్చి 14, ప్రభాతవార్త : ఉదయగిరి మండల పరిధిలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలో శనివారం నుంచి ఏప్రిల్ 23వ తేదీ వరకు ఒంటి పూట బడులు ప్రారంభమవుతున్నట్లు ఉదయగిరి మండల ఎంఈఓలు తోట శ్రీనివాసులు ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 7.45 నుండి 12.30 గంటల వరకు ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు నిర్వహించాలన్నారు. పదో తరగతి జరిగే పాఠశాలలో మధ్యాహ్నం ఒంటి గంట నుండి ఐదు గంటల వరకు పాఠశాలలు నిర్వహించాలన్నారు. ప్రతి పాఠశాలలో తగినంత నీరు అందుబాటులో ఉండే విధంగా చూడాలన్నారు.

దాతలను అభినందించిన డాక్టర్ విజయభాస్కర్‌రావు

కావలిరూరల్, మార్చి14 ప్రభాతవార్త : నిరాదరణ కోల్పోయిన పిల్లలను అక్కున చేర్చుకున్న దాతలను డాక్టర్ విజయభాస్కర్‌రావు అభినం దించడం జరిగింది. కావలి పట్టణం తుఫాన్ నగర్‌లోని సంయుక్త సేవా సంస్థ కార్యాలయంలో ఆ సంస్థ సంరక్షణలో ఉన్న పిల్లలకు నిత్యావసర వస్తువులు, బియ్యం, ప్రతినెలా వారిపేరుమీద పోస్టాఫీసులో వెయ్యిరూపాయలను నగదు జమ చేస్తున్న పాస్‌పుస్తకాలను శుక్రవారం అంద చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డాక్టర్ విజయభాస్కర్‌రావు పాల్గొని మాట్లాడారు. ఆటోడ్రైవర్ సురేంద్ర గత 12 సంవత్సరాలక్రితం సంయుక్త సేవాసంస్థను స్థాపించి దాతల సహకారంతో ఆయన చేస్తున్న సేవలు అభినందనీయమని తెలియచేశారు. నిరాదరణకు గురైన పిల్లలను సంయుక్త సేవాసంస్థ ద్వారా దత్తత తీసుకుని ప్రతినెలా వారి జీవనానికి అవసరమైన వస్తువులు, వారి పేరుమీద పోస్టాఫీసులో వెయ్యిరూపాయలు జమచేస్తున్న దాతలను అందరిని మనస్ఫూర్తిగా అభినందిస్తున్నానని తెలియచేశారు. పిల్లలందరూ శ్రద్ధగా చదుకోవాలని చదువే అన్నింటికి మూలమని తెలియచేశారు. తమయొక్క సహాయసహకారాలు సంయుక్తసేవాసంస్థకు ఎల్లవేళలా ఉంటాయని తెలియచేశారు. అనంతరం డాక్టర్ విజయభాస్కర్‌రావును సంయుక్తసేవాసంస్థ ద్వారా దుశ్శాలువాతో ఘనంగా సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సంయుక్తసేవాసంస్థ సభ్యులు ఎంవియన్ ప్రసాద్‌రావు, సంయుక్తసేవాసంస్థ వ్యవస్థాపక అద్యక్షులు గంగపట్నం సురేంద్ర, సంస్థ సభ్యులు పాల్గొన్నారు.

టిడిపినేత వివాహ వేడుకలలో నేతలు

సీతారామపురం మార్చి 14 ప్రభాతవార్త : సీతారా మపురం మండలంలోని ఓగూరువాండ్ల పల్లి గ్రామా నికి చెందిన టిడిపి సీనియర్‌నాయకుడు కాకు నాగేశ్వ రరావు కుమార్తె కాకు రమాదేవి వివాహ వేడుకలకు మండల టిడిపినాయకులు గాజులపల్లి చంద్రరెడ్డి, క్లస్టర్ ఇన్‌చార్జి వెంగలశెట్టి వెంకటేశ్వర్లు,టిడిపి మండ ల ప్రధాన కార్యదర్శి పిడుగు రమేష్, ఓబయ్య హాజరై వదువును ఆశీర్వదించారు. అనంతరం కాకు నాగేశ్వ రరావు కుటుంబసభ్యులను ఆప్యాయతగా పలకరించి ముచ్చటించారు.

పదవ తరగతి ఫలితాల్లో హైస్కూల్‌కు మంచి పేరు తీసుకురండి

హర హర రాదుల సేవా సమితి సభ్యులు



ముత్తుకూరు, మార్చి 14, ప్రభాతవార్త : విద్యార్థులు హై స్కూల్‌కు గ్రామానికి మంచి పేరు తీసుకురా వాలని హరిహర రాజుల సేవా సమితి సభ్యులు వావిళ్ళ వెంకటరమణయ్య అన్నారు. శుక్రవారం మండలంలోని కృష్ణపట్నం హైస్కూల్లో సరస్వతి దేవి పూజను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మేం చదువుకునే రోజుల్లో చాలా కష్టపడ్డామని ఇప్పుడు ప్రభుత్వం విద్యార్థులకు చదువుకు అవసరమైన ఏర్పాట్లు చేస్తుందని అన్నారు. విద్యార్థులు పోటీతత్వాన్ని అలవర్చుకోవాలని ఆయన అన్నారు. ఈ ఫలితాల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు తగిన పారితోషికం ఇవ్వడం జరుగుతుందని అన్నారు. 50 మంది విద్యార్థులకు, ప్యాడ్, పెన్సు, పంపిణీ చేయడం జరిగింది అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం సరళ, హర హర సేవా సమితి సభ్యులు ఆవుల పాండురంగయ్య, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమమే మా లక్ష్యం: కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి

నెల్లూరు రూరల్, మార్చి 14, ప్రభాతవార్త : నియోజకవర్గ పరిధిలోని సౌత్ మోపూర్ గ్రామంలో 50 లక్షల రూపాయల వ్యయంతో విలేజ్ ప్రైమరీ హెల్త్ సెంటర్ నందు ల్యాబ్ బిల్డింగ్ పనుల శంకుస్థాపన కార్యక్రమంలో టిడిపి నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి పాల్గొన్నారు. సౌత్ మోపూర్ గ్రామ ప్రైమరీ హెల్త్ సెంటర్ ఇప్పటికే అనేక గ్రామాలకు వైద్య సేవలు అందిస్తుందన్నారు. నాలుగు నెలల్లో ల్యాబ్ బిల్డింగ్ పనులన్నీ పూర్తి చేసి ల్యాబ్ ను ప్రజలకు అందుబాటులోకి తెస్తామన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ సహాయ సహకారాలతో నెల్లూరు రూరల్ శాసనసభ్యులు కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి నాయకత్వంలో నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో అభివృద్ధి పనుల జాతర సాగుతుంది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ టిడిపి నాయకులు ఇందుపూరు శ్రీనివాసలు రెడ్డి, మండల పరిషత్ అధ్యక్షుడు బూడిద విజయ్ కుమార్, సర్పంచ్ పోలయ్య, ఎంపీటీసీ రాపూరు చెంచమ్మ, మండల కన్వీనర్ పముజుల ప్రదీప్, టిడిపి నాయకులు రాపూరు శేఖర్, రవీంద్ర, అరేదుల మణి, మన్నవరం భాస్కర్, తుళ్లూరు రామయ్య, కండి అశోక్, పెంచలయ్య, అన్నం సుధాకర్ గౌడ్, పముజుల సతీష్, చీమల సుధాకర్, మన్నవరపు నరసయ్య, సుధాకర్, గుంజి రవి, ప్రభాకర్, సుధాకర్, పెంచలయ్య ఉంటా సురేష్, బండి వెంకటరమణయ్య, వెంకటేశ్వర్లు, రాపూరు రామయ్య, కిష్టయ్య, బండ్ల గోపాలయ్య, తిప్పన కామాక్షయ్య, రాజేష్, సునీల్, మోరా శివ, రాపూరు రవికుమార్, వెంకట రమణయ్య, పెరతురు వెంకయ్య, శ్యామయ్య, వెలసరి మస్తాన్, శివయ్య, అన్నపూర్ణమ్మ, బండి సీనయ్య, శీను, బిజెపి నాయకులు పముజుల సురేష్, తదితరులు పాల్గొన్నారు.

వైసీపీ ముస్లిం మైనారిటీ నేత షబ్బీర్‌కు ఆదాల పరామర్శ

నెల్లూరు రూరల్, మార్చి 14, ప్రభాతవార్త : నియోజకవర్గం లోని 19వ డివిజన్ కు చెందిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ముస్లిం మైనారిటీ నాయకులు షేక్ షబ్బీర్ ను నెల్లూరు పార్లమెంట్ నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పరిశీలకులు ఆదాల ప్రభాకర్ రెడ్డి శుక్రవారం నెల్లూరు నగరంలోని హరినాథపురంలోని ఆయన నివాసంలో పరామర్శించారు. ఇటీవల అనారోగ్యంకు గురై ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న షబ్బీర్ ను మాజీ ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డి పరామర్శించి ధైర్యం చెప్పారు. ముస్లిం మైనారిటీ నేత షేక్ షబ్బీర్ ను పరామర్శించిన వారిలో నెల్లూరు విజయ డెయిరి చైర్మన్ కొండ్రెడి రంగారెడ్డి, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు స్వర్ణ వెంకయ్య,పాశం శ్రీనివాస్, హరిబాబు యాదవ్, యేసు నాయుడు, మల్ల సుధాకర్ రెడ్డి, వై వి రెడ్డి, కొండేటి నరసింహారావు, స్వర్ణ జీవన్ ప్రసాద్, శ్రీధర్ బాబు, కల్లూరు లక్ష్మిరెడ్డి, నాగ శ్రీనివాసులురెడ్డి, షేక్ అల్లా బక్షు, షేక్ జిలాని, బెల్లంకొండ వెంకయ్య, నాని తదితరులు ఉన్నారు.

జర్నలిస్ట్ ఆవుల వెంకటేశ్వర్లు మృతికి పలువురు సంతాపం

కావలి, మార్చి14 ప్రభాతవార్త : కావలి సీనియర్ జర్నలిస్ట్ ఆవుల వెంకటేశ్వర్లు (59) మృతిచెందారు. కావలి పట్టణ కలయిక కళ్యాణమండపం పక్కనున్న ఆయన నివాసంలో భౌతికకాయాన్ని ఉంచారు. ఆయన మృతదేహాన్ని పలువురు సందర్శించి పూలమాలలు ఉంచి నివాళులర్పించారు. వివిధ స్వచ్ఛంద సంస్థల గౌరవాద్యక్షులు షేక్ బాష, వాయిస్‌ఆఫ్ ముస్లింమైనార్టి మొగల్ సలీంబేగ్, హ్యాపీసేవాసంస్థ ఘనీబాష, బాష, పిడియస్‌యు రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షులు కరవది భాస్కర్ సంతాపం వ్యక్తం చేశారు. తదితరులు పాల్గొని నివాళులర్పించారు. -జర్నలిస్ట్ అసోసియేషన్ సభ్యుల నివాళి...కావలి జర్నలిస్ట్ క్లబ్ సభ్యుడు ఆవుల వెంకటేశ్వర్లు అకాల మరణం అందరిని కలచివేసిందని జర్నలిస్ట్‌క్లబ్ సభ్యులు తెలిపారు. ఆయన మృతదేహంపై పూలమాలవుంచి నివాళులర్పించారు. ఆయన పవిత్ర ఆత్మకుశాంతి చేకూరాలని కోరారు. కుటుంబసభ్యులను పరామర్శించారు. -జర్నలిస్ట్‌క్లబ్‌లో సంతాపం.జర్నలిస్ట్‌క్లబ్ సభ్యులు ఆవుల వెంకటేశ్వర్లు మృతిచెందంతో జర్నలిస్ట్‌క్లబ్‌లో శుక్రవారం జర్నలిస్ట్‌లు సంతాపం వ్యక్తం చేశారు. ఆయన చిత్రపటానికి పూలమాలువేసి నివాళులర్పించారు. అమర్ రహే బాబు అంటూ నినాదాలు చేశారు.-బిజెపి నేతలు నివాళి.బిజెపి రాష్ట్ర సహకోశాధికారి, కందుకూరి గ్రూప్‌ఆఫ్ కంపెనీస్ ఛైర్మన్ కందుకూరి వెంకటసత్య నారాయణ, బిజెపి కావలి నియోజకవర్గ కన్వీనర్ సివిసి సత్యంలు జర్నలిస్ట్ ఆవుల వెంకటేశ్వర్లు నివాసానికి వెళ్లి మృతదేహంపై పూలమాలవుంచి నివాళులర్పించారు. కుటుంబసభ్యులను పరామర్శించారు.

ముగిసిన పోషణ్‌భీ-పడాయిబీ శిక్షణా తరగతులు

ఆత్మకూరు,మార్చి14,ప్రభాతవార్త: ఆత్మకూరు మండలంలో ని వాసిలి సెక్టార్ అంగన్‌వాడీ కార్యకర్తలకు గత మూడు రోజులుగా ఆత్మకూరు ఐసిడిఎస్ ప్రాజెక్ట్ అధికారిణి పి.సునీలత ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పోషణ్‌భీ-పడాయిభీ శిక్షణా తరగతులు గురువారంతో ముగిశాయి. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ అంగన్‌వాడీ కార్యకర్తలకు మూడురోజులుగా నిర్వహించిన శిక్షణా కార్యక్రమంలో 0-6సంవత్సరాల పిల్లల పోషణ స్థాయిని మెరుగుపరచాలని, తల్లులకు గృహ సందర్శనల ద్వారా తమ పిల్లల పెరుగుదల గురించి తెలియజేయాలని , అంగన్‌వాడీ కే ంద్రాల ద్వారా అందించే బాలామృతాన్ని చిన్నారులకు ఏవిధంగా పెట్టాలో తెలియజేయాలని, పుట్టిన బిడ్డకు ముర్రుపాలు తాపాలని, మొదటి 6నెలల వరకు తల్లిపాలు మాత్రమే తాపాలని తెలియజేయాలన్నారు. బిడ్డకు పాలు ఇచ్చే సమయంలో పాటించాల్సిన పద్ధల గురించి తెలిపా మన్నారు. 3-6 సంవత్సరాల పిల్లలు అంగన్‌వాడీ కేంద్రాలకు అధిక సంఖ్యలో వచ్చేలా చూడాల న్నారు. ప్రతినెల నిర్వహించే ఇసిసిఇ డేను సక్రమంగా నిర్వహించి తల్లిదండ్రులకు అంగన్‌వాడీ కేంద్రాల్లో నిర్వహించే ఆట, పాటల గురించి , కేంద్రంలో ఉండే ఆటవస్తువులను , టిఎల్ఎంలను ప్రదర్శించి తెలియజేయాలని, తమ చిన్నారులు చేసే అభివృద్ధులను,నైపుణ్యాలను వెలికితీసి తల్లిదండ్రుల ముందు ప్రదర్శించేలా చూడాల న్నారు. దాంతో అంగన్‌వాడీ కేంద్రాల్లో బలోపేతమవుతాయన్నారు. అదే విధంగా మూడవరోజు వికలాంగుల చిన్నారులను గుర్తించి వారి తల్లిదండ్రులకు ప్రభుత్వం అందించే సేవల గురించి తెలియజేయాలన్నారు. ఈ మూడురోజులు ఈకార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్తల్లో నవచేత నలో 0-3సంవత్సరాల చిన్నారుల గురించి,3-6సంవత్సరాల పిల్లలకు ఆధార్‌షీలా గురించి ప్రత్యేక శ్రద్ధతో కార్యక్రమాలను నిర్వహిం చాలని తెలిపారు. పోషణాస్థాయి, ప్రీస్కూలు కార్యక్రమాలపట్ల అవగాహన పెంచుకొని అంగన్‌వాడీ కే ంద్రాలను బలోపేతం చేయాలని ఆమె కోరారు. ఈకార్యక్రమంలో రీసోర్స్ పర్సన్స్‌గా సూపర్‌వైజర్లు నారాయణమ్మ, రత్నమ్మ, సురేఖలు వ్యవహరించారు. ఈకార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

ఘనంగా వైఎస్ఆర్‌టిఎ యానివర్సరీ వేడుకలు

అనంతసాగరం,మార్చి14,ప్రభాతవార్త: ఆంధ్రప్రదేశ్ వైఎస్ఆర్ టీచర్స్ అసోసియేషన్ ప్రభుత్వ గుర్తింపు వచ్చి నేటికి సంవత్సరం పూర్తయిన సందర్భంగా శుక్రవారం రాష్ట్ర ఉపాధ్యక్షుడు మెట్టుకూరు సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో నెల్లూరులో ఎంఎల్‌సి పర్వతరెడ్డి చంద్రశేఖర్ సమక్షంలో మొదటి యానివర్శరీ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా కేక్ కట్‌చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు కె.శివశంకర్‌రెడ్డి , ప్రధాన కార్యదర్శి ఎస్.కె.మున్నీర్‌జాన్, రాష్ట్ర కార్యదర్శి సురేంద్ర, జిల్లా విభాగ అధ్యక్షురాలు శ్రీలత, వేణుగోపాల్‌రెడ్డి, వెంకటేశ్వర్లు, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు పరిక్షా సామాగ్రి పంపిణీ



మర్రిపాడు,మార్చి14,ప్రభాతవార్త: మర్రిపాడు మండలంలోని కంపసముద్రం హైస్కూల్ విద్యార్థులకు శుక్రవారం మల్లు రమణారెడ్డి చారిటబుల్‌ట్రస్ట్ వ్యవస్థాపకులు మల్లు వెంకటేశ్వర్లు రెడ్డి 10వ తరగతి విద్యార్థులకు పరిక్షా సామాగ్రిని అందజేశారు. కీర్తిశేషులు మల్లు రమణారెడ్డి జ్ఞాపకార్థం ఆయన కుమారుడు , మల్లు రమణారెడ్డి చారిటబుల్ ట్రస్ట్ వ్యస్థాపకుడు మల్లు వెంకటేశ్వర్లురెడ్డి , వారి కోడలు, నెల్లూరు పార్లమెంట్ టిడిపి అంగన్‌వాడీ అధ్యక్షురాలు మల్లు స్వాతిరెడ్డి ఆధ్వర్యంలో 10వ తరగతి విద్యార్థులకు ఎగ్జామ్స్ ప్యాడ్, పెన్సు, పెన్సిల్, సర్టిఫికేట్స్ భద్రపరచుకునేందుకు జిప్‌ఫైల్‌ను అందజేశారు. గతంలో కూడా హైస్కూల్‌కు వేదికను నిర్మించారని, బోర్డు, మైక్ సిస్టమ్‌ను తమ ట్రస్ట్ ద్వారా అందజేశారన్నారు. భవిష్యత్తులో కూడా స్కూల్‌కు ఏ అవసరం వచ్చినా తమ ట్రస్ట్ ద్వారా అందజేస్తామన్నారు. ఈసందర్భంగా హైస్కూల్ ఉపాధ్యాయులు, గ్రామస్తులు, విద్యార్థులు వారిని శాలువాలు, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు , గ్రామస్తులు పాల్గొన్నారు.

టైలరింగ్ శిక్షణ కొరకు దరఖాస్తు చేసుకోండి

ఉలవపాడు, మార్చి 14, ప్రభాతవార్త : రాష్ట్ర ప్రభుత్వం మహిళల సంక్షేమం కోసం అహర్నిశలు కృషి చేస్తుందని అందులో భాగంగా మండల పరిధిలోని గ్రామీణ ప్రాంత మహిళలకు వివిధ కార్పొరేషన్ల ద్వారా టైలరింగ్ శిక్షణ ఇచ్చి నూతన కుట్టు మిషన్ అందజేయనున్నారని అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీఓ ఎన్.విజయ తెలియజేశారు. ఈ సందర్భంగా శుక్రవారం ఓ ప్రకటనలో ఆమె తెలిపారు. మండల పరిధిలో బీసీ, కాపు, కమ్మ, రెడ్డి, ఈబీసీ, ఆర్యవైశ్య, బ్రాహ్మిణ్, క్షత్రియులు చెందినవారు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. 18 సంవత్సరాల నుండి 50 సంవత్సరాల మధ్య వయసు కలిగి తెల్ల రేషన్ కార్డు, ఆదాయ, కుల దృవీకరణ, ఆధార్ కార్డు కలిగిన మహిళలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవడానికి అర్హులు. శిక్షణ కోసం దరఖాస్తు చేసుకునేటప్పుడు లబ్దిదారులలో 75 శాతం పైగా హాజరు కలిగి పూర్తి స్థాయి శిక్షణ పొందిన వారికి సర్టిఫికేట్, కుట్టు మిషన్ ఉచితంగా అందజేయబడుతుంది. ఆసక్తి కలిగిన మహిళలు స్థానిక సచివాలయంలోని వెల్ఫేర్ సహాయకులను సంప్రదించి దరఖాస్తు చేసుకోవాలని పేర్కొన్నారు.

నేడు కాకాణి గోవర్ధన్‌రెడ్డి, ఎమ్మెల్సీ చంద్రశేఖర్‌రెడ్డిలు రాక

వరికుంటపాడు, మార్చి 14, ప్రభాతవార్త : మాజీ మంత్రి, వైసీపీ జిల్లా అధ్యక్షులు కాకాణి గోవర్ధన్‌రెడ్డి, ఎమ్మెల్సీలు పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి, మేరుగ మురళీధర్, ఉదయగిరి నియోజకవర్గ వైసీపీ సమన్వయకర్త మేకపాటి రాజగోపాల్‌రెడ్డిలు పర్యటించనున్నారని వైకాపా మండల కన్వీనర్ మందలపు తిరుపతినాయుడు తెలిపారు. వైకాపా ఉదయగిరి నియోజకవర్గ సమన్వయకర్త మేకపాటి రాజగోపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో మండల పరిధిలోని కనియంపాడు రెవెన్యూ పరిధిలో ఉన్న అగ్రిగోల్డ్ భూముల్లో ఉన్న గ్రామాల్లో జామాయిల్, ఎర్ర చందనం చెట్లను అక్రమంగా నరికి వేయడంతో ఆ భూములను పరిశీలించడం జరుగుతుందని, అనంతరం ఆ కలప సంపదను దోచుకున్న వారిపై చర్యలు తీసుకోవాలని తహశీల్దార్‌కు వినతిపత్రం అందజేయడం జరుగుతుందని కాబట్టి మండలంలోని వైసీపీ ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, వైకాపా నేతలు, కార్యకర్తలు, అభిమానులు, తరలివచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మండల పార్టీ కన్వీనర్ మందలపు తిరుపతినాయుడు కోరారు.

విజయదుర్గ ఆస్థానపీఠంలో మహాలక్ష్మి మహాగణపతి హోమం

కావలి, మార్చి14 ప్రభాతవార్త : కావలి రూరల్ మండలం రాజువారిచింతలపాలెంలో వేంచేసి ఉన్న శ్రీశ్రీశ్రీ విజయదుర్గ ఆస్థానపీఠంలో స్వస్తిశ్రీ క్రోదినామ సంవత్సరం ఫాల్గుణమాసం పౌర్ణమి సందర్భంగా శుక్రవారం మహాయాగం, మహాలక్ష్మి మహాగణపతి హోమం కార్యక్రమాలు నిర్వహించారు. ఈ ఆస్థానపీఠం మఠాధిపతి పత్రి వీరబ్రహ్మయ్యస్వామి ఈ కార్యక్రమాలను చేపట్టారు. భక్తులకు సౌకర్యాలు కల్పించారు. అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. మఠాధిపతి పత్రి విరబ్రహ్మయ్యస్వామి భక్తులను ఆశీర్వదించారు.

మల్లేశ్వరస్వామికి పుష్పయాగం

కావలి, మార్చి14 ప్రభాతవార్త : కావలి పట్టణంలో వేంచేసి ఉన్న శ్రీ దుర్గాభ్రమరాంబసమేత మల్లేశ్వర స్వామి (కావలి శివాలయం) ఆలయంలో శుక్రవారం రాత్రి మల్లేశ్వరస్వామికి పుష్పయాగం ఎంతో వైభవంగా జరిగింది. ఆలయ అనువంశిక అర్చకులు ఎఆర్ శశిధర్ గురుకుల్ భక్తులకు సౌకర్యాలు కల్పించారు. స్వామివారి వార్షిక ఉత్సవాల సందర్భంగా 16 రోజుల పండుగను పురస్కరించుకుని స్వామివారికి పుష్పయాగం నిర్వహిస్తున్నట్లు అర్చకులు శశిధర్ గురుకుల్ తెలిపారు. అనంతరం ఊంజల్‌సేవ కార్యక్రమం ఎంతో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో భక్తులు పాల్గొని పుష్ప యాగాన్ని, ఊంజల్‌సేవను తిలకించి తరించారు.

ఆగిన ఇళ్ల నిర్మాణాలకు నిధులు మంజూరు

దగదర్తి, మార్చి 14, ప్రభాతవార్త : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గృహ నిర్మాణ సంస్థ ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ఎన్టీఆర్ హౌసింగ్ స్కీమ్ కింద ఇల్లు గతంలో ఆగిపోయిన ఇళ్ళకి అన్నింటికి కూడా ఎస్సీ, ఎస్టీ, బీసీ వర్గాల అందరికి కూడా 2019 టూ స్టిల్ ఎస్సీ రూ.50వేలు, ఎస్టీ రూ.75వేలు, బీసీ రూ.50వేలు చొప్పున ఆగిపోయిన ఇల్లు అన్నింటికి కూడా డబ్బులు ఇవ్వాలని గవర్నమెంట్ నిర్ధేశించిన జిల్లా కలెక్టర్ ఆదేశాలను, అదే విధంగా జిల్లా పీడీ ఆదేశానుసారం మండలంలో ఎంపీడీఓ సహాయ సహకారాల తోటి హౌసింగ్ సిబ్బం దితోటి ఈ ప్రోగ్రాంను ముందుకు తీసుకెళ్లి అందరిని జూన్ నాటికి గృహ ప్రవేశ మహోత్సవాలలో భాగంగా ఇళ్లల్లోకి చేర్చే కార్యక్రమాన్ని ముందంజలో ఉంచుతానని హౌసింగ్ ఏఈ హేమంత్ కుమార్ స్పష్టం చేశారు.

గిరిజనులకు అండగా సీపీఎం నాయకులు

ఇందుకూరుపేట, మార్చి 14, ప్రభాతవార్త : నెల్లూరు జిల్లా ఇందుకూరుపేట మండలం కోరుటూరు గ్రామంలోని యానాదిదిబ్బ గిరిజనులకు ఏళ్ల నాటి స్మశానవాటికను ఆక్రమించేందుకు కొంత మంది ప్రభుత్వ అధికారులు ఆక్రమించి బంధువుల పేరు మీద పట్టాలు తెచ్చుకొని ఈ భూములు తమవని చెప్పటంతో సీపీఎం నాయకులు గిరిజన స్మశాన స్థలానికి చేరుకొని స్థానిక గిరిజనులకు అండగా నిలిచారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత 40 సంవత్సరాల నుండి గిరిజనులు స్మశానంగా వాడుకుంటున్నారన్నారు. కొంత మంది రెవెన్యూ అధికారులు వారి అధికారాన్ని ఉపయోగించి.. ఈ స్మశాన భూమిని వాళ్ళ బంధువుల పేర్లు మీద పత్రాలు సృష్టించి.. 2018 రికార్డులో మిగులు భూములుగా చూపిస్తున్న గిరిజనుల స్మశాన వాటిక స్థలంపై వారి కన్ను పడి స్మశానవాటిక పట్టాలు మంజూరు చేయించుకున్నారు. అధికారులు కూడా మంజూరు చేశారు. స్మశానాన్ని ఖాళీ చేయాలని గిరిజనులు బెదిరిస్తున్నారు. స్థానిక అధికారులకు తెలియజేయడమేమిటంటే.. 40 ఏళ్ల నుండిగిరిజనులు స్మశాన వాటికగా వాడుకుంటున్న స్థలాన్ని రెవెన్యూ శాఖలో ఉంటున్న అధికారులు వాళ్ల కుటుంబ సభ్యుల పేర్ల మీద పట్టాలు తెచ్చుకొని గిరిజనులను బెదిరిస్తున్నారు. ఇది మంచిది కాదని హెచ్చరిస్తున్నారని, వారిని కులం పేరుతో దూషిస్తున్నారని, వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు. సోమరాజుపల్లి గ్రామ సర్వేయర్ తుమ్మల విజయ్ కుమార్‌కి సంబంధం లేకపోయినా కోరుటూరు కొచ్చి గిరిజనులను బెదిరించి వెళ్లారని మండిపడ్డారు. దీని మీద సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేశారని గుర్తు చేశారు. దీని మీద ఎస్సీ, ఎస్టీ అట్రాసిటి కేసు నమోదు చేయాలని సీపీఎం పార్టీ తరుపున డిమాండ్ చేశారు. ఈ అంశంపై అవసరమైతే గిరిజన సంఘాలతో కలిసి ఆందోళన నిర్వహిస్తామన్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు త్వరితగతిన పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఎం పార్టీ నాయకులు నెల్లూరు జిల్లా సీఐటీయు అధ్యక్షులు టీవీవీ ప్రసాద్, ఇందుకూరుపేట మండల కార్యదర్శి మైపాటి కోటేశ్వరరావు, మైపాడుకార్యదర్శి చీమకుర్తి రామిరెడ్డి, ఇందుకూరుపేట కార్యదర్శి కోనేటి వెంకయ్య, గంగపట్నం కార్యదర్శి వేణు, ఆటోయూనియన్ నాయకుడు మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

వేడుకగా శ్రీరుక్మిణి సత్యభామ సమేత వేణుగోపాలస్వామి రథోత్సవం

బుచ్చి మార్చి 14 ప్రభాతవార్త బుచ్చిరెడ్డిపాళెం మండలంలోని పంచేడు గ్రామంలో శ్రీరుక్మిణి సత్యభామ సమేత వేణుగోపాలస్వామి వారి బ్రహ్మోత్సవాలలో భాగంగా స్వామి వారి రథోత్సవం కన్నుల పండుగగా నిర్వహించారు. ఉదయం స్వామివారి రథోత్సవం వద్ద అర్చకులు మేళ్ళ చెరువు ఆంజనేయశర్మ మొదట పుణ్యాహవచనం, రథంగ హోమం నిర్వహించారు. తరువాత వాస్తు పూజ, కార్యక్రమాలు నిర్వహించారు. ఈ పూజా



కార్యక్రమాలను బొమ్మ శరత్‌రెడ్డి,శాంతి ,కుమారు దు బొమ్మ వినోద్, ప్రవల్లిక దంపతులు నిర్వహిం చారు. పూజా కార్యక్రమాల అనంతరం ఆలయ వద్ద నుండి రథోత్సవం ప్రారంభం అయింది. మ హిళలు పెద్దఎత్తున పాల్గొని రథాన్ని లాగారు. మేళతాళల నడుమ మంగళవాయిద్యాల నడుమ రథోత్సవం కన్నుల పండుగగా నిర్వహించారు. కొంతమంది భక్తులు రథం వద్ద గుమ్మడి కాయలు కొట్టి, మిరియాలు చల్లి మొక్కులు తీసుకున్నారు. అంగరంగ వైభవంగా రథోత్సవ సాగగా కార్యక్ర మాలను ఆలయ ధర్మకర్త పెనాక ప్రభాకర్‌రెడ్డి పర్యవేక్షించారు. శరత్ దంపతులు భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈకార్యక్రమంలో భక్తులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

దేవకుమార్‌రెడ్డిని సన్మానించిన మోహన్‌రెడ్డి

కోవూరు, మార్చి 14 ప్రభాతవార్త : నెల్లూరు జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడిగా కోవూరు మండలం పోతిరెడ్డిపాలెం గ్రామానికి చెందిన నెట్రంబాక మోహన్‌రెడ్డిని నియమించింది. ఈ మేరకు మోహన్‌రెడ్డి తన రాజకీయ గురువైన చేవూరు దేవకుమార్‌రెడ్డిని కలిసి శాలువాతో సత్కరించి పూలబొకేతో అభినందించారు.

ట్రైనీ డీఎస్పీని ఆదర్శంగా తీసుకోవాలి

కోవూరు, మార్చి 14 ప్రభాతవార్త : చిన్న వయస్సులోనే పోలీస్ శాఖలో ఉన్నతమైన పదవిని పొందిన ట్రైనీ డీఎస్పీ శివప్రియను ప్రతి విద్యార్థిని ఆదర్శంగా తీసుకుని ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ప్రముఖ సైకాలజిస్ట్ డాక్టర్ నరసింహమూర్తి తెలిపారు. స్థానిక సాంఘిక సంక్షేమ వసతి గృహ సముదాయ సమావేశం మం దిరంలో శుక్రవారం నిర్వహించిన వాచ్‌ల పంపిణీ కార్యక్రమం అనంతరం ట్రైనీ డీఎస్పీని సంక్షేమాధికారుల ఆధ్వర్యంలో శాలువా, పూలబొకేతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం ప్రభుత్వ శాఖలో ఉన్నత స్థానంలో ఉన్న వారందరూ గతంలో ప్రభుత్వ పాఠశాలల్లోనూ సంక్షేమ వసతి గృహాల్లోనూ చదివి వచ్చిన వారే అన్నారు. అటువంటి వారిని స్ఫూర్తిగా తీసుకుని భవిష్యత్తులో ముందుకు రావాలని పిలుపునిచ్చారు. అనంతరం ట్రైనీ డీఎస్పీని సత్కరించారు. ఈ కార్యక్రమంలో కోవూరు ఎస్సై రంగనాథ్ గౌడ్, ఏఎస్‌డబ్ల్యూవో తిరుపతయ్య, సంక్షేమాధికారులు, వెంకట్రావు, వెంకటయ్య, రాంబాబు, నాగరాజు, పద్మ, మేరీ సుప్రజ, జ్యోతిరాణి, విద్యార్థులు ఉన్నారు.

ఘనంగా ఏపి వైఈఎస్ జనరల్ బాడీ సమావేశం

నెల్లూరు,మార్చి14 ప్రభాతవార్త-విద్యశుక్రవారం నగరంలోని స్థానిక మినిబైపాస్‌లోని ఓ హోటల్‌లో ఏపీ వైఈఎస్ (యాదవ ఎంప్లాయిస్) అసోసియేషన్ జనరల్‌బాడీ సమావేశాన్ని అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు దామనబోయిన వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మా ట్లాడుతు అసోసియేషన్‌అభివృద్ధికి సమీష్టి సహకారం అవసరమన్నారు. అలాగే యాదవుల అభివృద్ధికి అందరూ సంఘటితంగా పాటుపడాలని పిలుపునిచ్చారు.ఇప్పటికే అసోసియేషన్ ఆధ్వర్యంలో అనేక కార్యక్రమానలు చేపట్టామన్నారు. అనంతరం అడహక్ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అసోసియ షన్‌తాత్కాలిక అధ్యక్షులుగా ఎన్.రవీంద్ర, ప్ర ధాన కార్యదర్శిగా పల్లా శ్రీనివాసులు, ఆర్థిక కార్య దర్శిగా యనమల జానకిరాంలు ఏకగ్రీవంగా ఎంపికైయ్యారు. ఉడత వెంకటేశ్వర్లు, పులి జగదీష్, గుమ్మడి శ్రీనివాసులు,మన్మథరావు, మురళి,శివ ,సుకు మార్, సురేష్‌బాబు, బి.కోటేశ్వరరావు, సుంకు వెంకటేశ్వర్లు, కాళ్ల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

తుమ్మలపెంటరోడ్డులో కరెంటు స్తంభంను ఢీకొట్టి పల్టీలు కొట్టిన కారు

కావలి, మార్చి14 ప్రభాతవార్త కావలి పట్టణ తుమ్మలపెంటరోడ్డులో అతివేగంతో కారు కరెంటు స్తం భాన్ని ఢీకొట్టిమూడు పల్టీలుకొట్టింది. ఈ సంఘటన శుక్రవారం జరిగింది. అయితే, ఈ కారులో ఎంతమందిఉన్నారు, ఎంతమందికిగాయాలు అయ్యాయి అన్న సమాచారంలేదు. ఈ కారులో ప్రయాణిస్తున్నవారు పరారైనట్లు ప్రచారం సాగుతుంది. ఈ సంఘటన తెలుసుకుని విద్యుత్ అధికారులు, పోలీసు అధికారులు సంఘటన ప్రదే శానికి తరలివెళ్లారు. కరెంటుస్తంభంను ఢీకొ ట్టడంతో దాదాపు 15వేలు పైచిలుకు విద్యుత్‌శాఖకు నష్టంవాటిల్లిందని తెలిపారు. కారు నెంబరుతో పోలీసులు సమాచారం రాబట్టేందుకు ప్రయత్నిస్తున్నారు.

మామిడి తోటలను పరిశీలించిన శాస్త్రవేత్తలు

ఉలవపాడు, మార్చి 14, ప్రభాతవార్త కే.రాజుపాలెం గ్రామంలో మామిడి తోటల రైతులతో నూజివీడు ఉద్యాన పరిశోధన కేంద్రం నుంచి వచ్చిన సీనియర్ సైంటిస్టు కనక మహాలక్ష్మీ రైతులతో మాట్లాడుతూ నల్ల తామర పురుగు, తేనె మంచి పురుగు ఉధృతి ఎక్కువ ఉన్నందువలన, దీని వల్ల ఎక్కువ నష్టం చేకూరుతుందని తెలియజేశారు. దీని నివారణకు బుప్రోఫెజిన్, ఎసిఫేట్ కెమికల్స్ 1.5 గ్రాములు ఒక లీటరు నీటిలో పిచికారి చేయాలని సూచించారు. అలాగే నివారణకు రైతులు పసుపు, బులుగు జిగురు అట్టలను వాడాలని తెలియజేశారు. జిగురు అట్టలు అందుబాటులో లేనిచో కాటన్ చీరలను జిగురు పదార్థాలలో ముంచి వాటిని చెట్ల మధ్యలో కట్టమన్నారు. అలాగే ఆంత్రక్నోస్ పక్షి తెగులు కూడా మామిడి తోటలో ఉధృతి ఎక్కువ ఉందనితెలియజేశారు. దీని నివారణకు సాఫ్‌మందును పిచికారి చేయాలన్నారు. మండల ఉద్యానఅధికారిణిబి.జ్యోతి,గ్రామరైతులు పాల్గొన్నారు

ఆదాలతో కాకాణి భేటీ

నెల్లూరు రూరల్, మార్చి 14, ప్రభాత వార్త నెల్లూరు పార్లమెంట్ నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పరిశీలకులు ఆదాల ప్రభాకర్ రెడ్డిగారు జిల్లా వైఎస్ఆర్సీపీ అధ్యక్షులు కాకాణి గోవర్ధన్ రెడ్డిగారితో భేటీ అయ్యారు. ఈ మేరకు శుక్రవారం ఆయన నెల్లూరు నగరంలోని జిల్లా వైసీపీ కార్యాలయంలో పార్టీ అధ్యక్షులు కాకాణి సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా ఇరువురు నాయకులు పలు అంశాలపైన, జిల్లాలో నెలకొన్న తాజా రాజకీయ పరిస్థితులపై చర్చించారు. నెల్లూరు విజయ డైరీ చైర్మన్ కొండ్రెడి రంగారెడ్డి, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు స్వర్ణ వెంకయ్య,పాశం శ్రీనివాస్, హరిబాబు యాదవ్, యేసు నాయుడు, మల్లు సుధాకర్ రెడ్డి, వై వి రెడ్డి, కొండేటి నరసింహారావు, స్వర్ణ జీవన్ ప్రసాద్, శ్రీధర్ బాబు, కల్లూరు లక్ష్మిరెడ్డి, నాగ శ్రీనివాసులు రెడ్డి, షేక్ అల్లా బక్షు, షేక్ జిలాని, బెల్లంకొండ వెంకయ్య, నాని తదితరులు ఉన్నారు.

అంతిమయాత్ర వాహనాన్ని ప్రారంభించిన వంశీధర్‌రెడ్డి

నెల్లూరు, మార్చి 14, ప్రభాతవార్త-వైద్యం నగర్‌లోని రామ్మూర్తి నగర్‌లో ఉన్న బీజేపీ జిల్లా కేంద్ర కార్యాలయంలో శుక్రవారం ఉదయం 10గంటలకు పుండ్ల వెంకురెడ్డి చారిటబుల్ ట్రస్టు జ్ఞాపకార్థం అంతిమయాత్ర వాహనాన్ని భారతీయ జిల్లా అధ్యక్షులు శీపారెడ్డి వంశీధర్‌రెడ్డి శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వంశీధర్‌రెడ్డి మాట్లాడుతూ హిందూ సంప్రదాయాల ప్రకారం అంతిమయాత్ర అనేది జీవితంలోని చివరి ఘట్టం అని, ఇది ఒక పవిత్రమైన ఆధ్యాత్మికంగా ప్రాముఖ్యత గలదని, మరణించిన వారి గౌరవాన్ని పరిరక్షిస్తూ, నిరుపేద కుటుంబాలకు తగిన సహాయాన్ని అందించేందుకు పట్టణ ప్రజలు ఉచితంగా టోల్ ఫ్రీ నెంబరుకి కాల్ చేసి 9182735449 ఉపయోగించుకోవచ్చన్నారు. ఈ ట్రస్టు ద్వారా పేదలకు గత 20 సంవత్సరాల నుండి మంచినీరు అలాగే పేద విద్యార్థులకు స్కూళ్లు ఫీజులు అందిస్తున్న పుండ్ల వెంకురెడ్డి చారిటబుల్ ట్రస్టుని అభినందించారు. ఈ కార్యక్రమంలో చారిటబుల్ ట్రస్టు మేనేజర్ సుబ్బారెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు నరసింహనాయుడు, జిల్లా ప్రధాన కార్యదర్శులు గడ్డం విజయ్ కుమార్, యారబోలు రాజేష్; జిల్లా కార్యదర్శి చిలకా ప్రవీణ్ కుమార్, ఓబీసీ మోర్చా జోనల్ ఇన్‌ఛార్జీ ముక్కు రాధాకృష్ణ గౌడ్, ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గిరి కుమార్ గౌడ్, ఆఫీస్ సెక్రటరీ కుప్పా ప్రసన్న, లెక్కల రాజశేఖర్ రెడ్డి, మండల అధ్యక్షులు మింగా కిరణ్, చిత్తాతూరు పద్మావతి, వెంగల్ రెడ్డి, మదన్ సాయి రెడ్డి, రాములు, దొర, సురేష్, కిరణ్, అవినాష్, జిల్లా నాయకులు, ట్రస్టు సభ్యులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

జనసేన ఆవిర్భావసభకు సిద్ధు నేతృత్వంలో బయలుదేరిన జనసైనికులు

కావలి, మార్చి14 ప్రభాతవార్త పిఠాపురంలో జరుగుతున్న జనసేన ఆవిర్భావసభకు కావలి నియోజకవర్గం జనసేన సీనియర్‌నేత ఎంవి.సిద్ధు ఆధ్వర్యంలో శుక్రవారం 80మంది జనసైనికులు తరలివెళ్లారు. ఈ సందర్భంగా సిద్ధు మాట్లాడారు. జనసేన 12వ ఆవిర్భావసభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. గత 12 సంవత్సరాలనుండి జనసేనపార్టీ నిర్వహించే ప్రతి ఆవిర్భావసభకు కావలి నియోజకవర్గం నుండి భారీగా తరలివెళ్లడం జరిగిందన్నారు. ఈ రోజు 2 బస్సుల్లో జనసైనికులతో పిఠాపురంకు బయలుదేరామన్నారు. జనసేనపార్టీ కావలిరూరల్ మండల అధ్యక్షులు తిరుపతిస్వామి, బోగోలు మండల ప్రధానకార్యదర్శి చంటి, చేవూరు నాయక్, మల్లికార్జునయాదవ్, సాయి, వహీద్, విష్ణు, ప్రభు, జనసేనపార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

ఇష్టపడితే ఫలితాలు మీ వెంటే

కోవూరు, మార్చి 14 ప్రభాతవార్త : పదవ తరగతి అనేది విద్యార్థి జీవితంలో అత్యంత కీలకమని, ఈ దశలోనే ప్రతి విద్యార్థి కష్టపడి కాకుండా ఇష్టపడి చదివితే ఫలితాలు మీ వెంట పరుగులు తీస్తాయని ట్రైనీ డీఎస్పీ ఏ. శివప్రియ తెలిపారు. కోవూరులోని సాంఘిక సంక్షేమ వసతి గృహ సముదాయ సమావేశ మందిరంలో శుక్రవారం కోవూరు ఏఎస్‌డబ్ల్యూ పరిధిలోని 7 వసతి గృహాల్లో విద్యనభ్యసిస్తున్న 80 మంది పదవ తరగతి విద్యార్థులకు పెద్ది ప్రభావతి చారిటబుల్ ట్రస్టు ద్వారా వాచ్‌లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రస్తుతం పదవ తరగతి విద్యార్థులు ఆందోళన చెందకుండా మానసిక ఒత్తిడికి గురి కాకుండా పరీక్షలు రాయాలని పిలుపునిచ్చారు. ఒక ప్రశ్నకు ఎంత సమయం సరిపోతుందో సరి చూసుకుని తద్వారా జవాబులు రాయాలన్నారు. ప్రస్తుతం ప్రభుత్వం శక్తి యాప్ ప్రవేశపెట్టిందని, అత్యవసర సమయాల్లో ఈ యాప్ ఆడపిల్లలకు ఉపయోపడుతుందన్నారు. ఈ యాప్‌ను తమ తల్లిదండ్రుల సెల్‌లో ఇన్‌సాల్ చేసుకోవాలన్నారు. ప్రముఖ సైకాలజిస్ట్ డాక్టర్ నరసింహమూర్తి మాట్లాడుతూ ప్రతి విద్యార్థి ఒక లక్ష్యాన్ని ఎంచుకుని దానిని సాధించాలనే పట్టుదలతో ముందుకు సాగినప్పుడే అద్భుతమైన ఫలితాలు వస్తాయన్నారు. ఈ ట్రస్టు ద్వారా ఇప్పటికే నిర్వాహకులు అనేక సామాజిక సేవా కార్యక్రమాలు చేపట్టడం జరిగిందన్నారు. ఇందుకు ట్రస్టు నిర్వాహకులు పెద్ది మారుతీ నాగార్జున, సత్యవతిలను ప్రత్యేకంగా అభినందిస్తున్నామన్నారు. సమయపాలన సాధించి నూరుశాతం ఫలితాలు సాధించాలన్నారు. కోవూరు ఏఎస్‌డబ్ల్యూ తిరుపతయ్య మాట్లాడుతూ సంక్షేమ వసతి గృహంలో చదువుతున్న విద్యార్థులు దాతలు ఇచ్చిన సదుపాయాలను సద్వినియోగం చేసుకుని నూరుశాతం ఫలితాలు సాధించాలన్నారు. సోమవారం నుంచి పరీక్షలు జరగనున్న నేపథ్యంలో పరీక్షా నిర్వాహకులు ఇటువంటి మంచి కార్యక్రమాలు చేపట్టడం విద్యార్థులకు మరింత ధైర్యాన్ని అందించిందన్నారు. కోవూరు ఎస్సై రంగనాథ్ గౌడ్ మాట్లాడుతూ పెద్దలు ఇచ్చిన ఈ సూచనలను ప్రతి విద్యార్థి తప్పక పాటించాలన్నారు. సోషల్ మీడియా మొబైల్ పట్ల తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఈ వయస్సులో సెల్‌ఫోన్ జోలికి వెళ్తే అత్యంత ప్రమాదకరమని ఆయన సూచించారు. ట్రస్టు నిర్వాహకులు ఇటువంటి మంచి కార్యమ్రకం చేపట్టడం ఇతరులకు స్ఫూర్తిదాయకమని, దీనిని నిరంతరం కొనసాగించాలని ఆయన నిర్వాహకులకు సూచించారు. ఇంకా ఈ కార్యక్రమంలో సంక్షేమాధికారులు వెంకటయ్య, వెంకట్రావు, రాంబాబు, పద్మ, సుప్రజ, జ్యోతిరాణిలు పలు సూచనలు చేశారు. అనంతరం కోవూరు ఏఎస్‌డబ్ల్యూ పరిధిలోని మూడు మండలాల్లో ఉన్న 7 సాంఘిక సంక్షేమ వసతి గృహంలోని విద్యార్థులకు ట్రస్టు ద్వారా వాచ్‌లను పంపిణీ చేశారు.

ఎల్‌హెచ్‌ఎంఎస్ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకోవాలి

కోవూరు, మార్చి 14 ప్రభాతవార్త : కోవూరు పోలీస్‌స్టేషన్ పరిధిలో ఇంటికి తాళం వేసి సుదూర ప్రాంతాలకు విహార యాత్రలకు వివాహాలకు వెళ్లేవారు సమీపంలో ఉన్న పోలీస్‌స్టేషన్‌కు సమాచారం ఇచ్చి ఎల్‌హెచ్‌ఎంఎస్ యాప్‌ను తమ ఫోన్‌లో ఇన్‌స్టాల్ చేసుకోవాలని ట్రైనీ డీఎస్పీ శివప్రియ తెలిపారు. ఈ మేరకు శుక్రవారం పోలీస్‌స్టేషన్‌లో ఆమె మాట్లాడుతూ ఇప్పటికే ఈ యాప్‌కు సంబంధించి పోలీస్‌శాఖ ద్వారా అన్ని ప్రాంతాల్లో ప్రచారం కూడా నిర్వహించడం జరిగిందన్నారు. ఇళ్లకు తాళాలు వేసి బయటకు వెళ్లేవారు పోలీస్‌స్టేషన్‌కు సమాచారం ఇస్తే మీ ఇంటిపై తగు నిఘా ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. తద్వారా దొంగతనాలను నివారించేందుకు అవకాశం ఉంటుందన్నారు. ఇప్పటికే స్టేషన్ పరిధిలోని పలు ప్రధాన రహదారుల్లో సీసీ కెమెరాలు కూడా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఇప్పటికైనా ప్రజలు ఎల్‌హెచ్‌ఎంఎస్ యాప్‌ను తమ ఫోన్‌లో తప్పక ఇన్‌స్టాల్ చేసుకుని పోలీస్ శాఖకు సహకరించాలన్నారు ఈ కార్యక్రమంలో.ఎస్సై రంగనాథ్ గౌడ్ ఉన్నారు.

పంటకు సాగునీరు అందక రైతులు అవస్థలు

- మరమ్మత్తులకు నోచుకోని తెలుగుగంగ కాలువ

సైదాపురం, మార్చి 14, ప్రభాతవార్త అన్నదాత సుఖీభవ అనే పథానికి తెలుగుగంగ అధికారులు నిర్లక్ష్యం కారణంగా అర్థం లేకుండా పోతుంది. ఆరుగాలం కష్టపడి రైతులు పంటలు పండిస్తుంటే ఆ పంట చేతికి అందివచ్చే సమయానికి సాగునీరు అందక రైతులు గగ్గోలు మంటున్నారు. మండల పరిధిలోని కమ్మవారిపల్లిలో సుమారు 50 ఎకరాల వరి, 50 ఎకరాలు చవక, నిమ్మచెట్లు వంటి పంటలను రైతులు సాగు చేసుకుం టున్నారు. ఈ క్రమంలో వరి పంటలకు సకాలంలో నీరు అందకపోవడంతో వరి పైరు నోళ్లు వెలదీస్తున్నాయి. ఈ పంటకు ప్రధానంగా సమీపంలో ఉన్న తిమ్మ సముద్రం, చెరువు ఆయకట్టు నీరు, అలాగే తెలుగుగంగ ఆధారంగా పంటలు రైతులు సాగు చేసుకుంటున్నారు. ఈ ఏడాది వర్షాలు పడటంతో చెరువులోకి నీరు చేర

డంతో వరి సాగును రైతులుచేపట్టారు. దీంతో ప్రస్తు తం వరి పంట పొట్టదశలో ఉంది. ఈ క్రమంలో చెరువులో ఉన్న నీరు అడుగంటిపోవడంతో వరి పంటకు తడులు ఎలా అందించాలో అర్థంకాక రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. చెరువుకు అందాల్సిన తెలు గుగంగ నీరు రాగనరామాపురం సమీపంలో చెరువుకు నీరు అందించే తెలుగుగంగ కాలువకు గండిప డటంతో నీరు చెరువుకు వచ్చే అవకాశం లేదు. దీంతో రైతులు గండి మరమ్మత్తులు చేసి తమ చెరువుకు నీరు అందించాలని తెలుగుగంగ అధికారులు పాలకుల దృష్టికి తీసుకెళ్లినా కనీసం పట్టించుకోవడం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి తెలుగుగంగ కాలువకు తాత్కాలిక మరమ్మత్తులు చేసి తమ వరి పంటలకు నీరు అందించాలని సాగు దారులు అధికారులను కోరుతున్నారు.

సాంకేతిక కారణాలతో నిలిచిన రథం

బిట్రగుంట మార్చి 14(ప్రభాతవార్త):బోగోలు మండలం కొండ బిట్రగుంట బ్రహ్మోత్సవాలలో భాగంగా రథోత్సవం లో సాంకేతిక కారణాల వల్ల ప్రారంభం అయినా కొద్ది సేపటికే చక్రంలో సాంకేతిక కారణాలతో దాదాపు 2 గంటలకు పైగా అంతరాయము ఏర్పడింది. మరమ్మత్తులు చేపడుతున్నారు. రాత్రి 7 గంటల వరకు కదలలేదు.

చెత్త సంపద కేంద్రాన్ని పరిశీలించిన ఎంపిడిఒ

సంగం మార్చి 14 ప్రభాతవార్త సంగం మండలం మక్తాపురం గ్రామంలో చెత్త నుండి సంపద తయారి కేంద్రాన్ని ఎంపిడిఒ షాలెట్ పరిశీలించారు.చెత్త సంపద కేంద్రంలో తొట్లలో వానపాములు వేసి వానపాముల ఎరువు ఏలా తయారు చేయాలన్న విషయాన్ని ఆమె తెలియజేశారు. ఈ ఎరువు వల్ల ఎంతో ఉపయోగం ఉందని ఆమె తెలిపారు. పంచాయితీకి కూడా ఆదాయ వనరుగా మారుతుందని ఆమె తెలిపారు. ఈకార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పూనేటి అనూషా, టిడిపి సీనియర్ నాయకులు చెన్నూరు మోహన్‌రెడ్డి,ఇఒపిఆర్‌డి ప్రసాద్ , గ్రామ కార్యదర్శి అరుణ తదితరులు పాల్గొన్నారు.

ప్రకృతి వ్యవసాయంతో రైతుకు మేలు : మన్నేటి

ఉదయగిరి, మార్చి 14, ప్రభాతవార్త ప్రకృతి వ్యవ సాయంతో రైతులతో పా టు భూమికి కూడా మేలు జరుగుతుందని తాను స్వ యంగా గత నాలుగు సం వత్సరాలుగా ప్రకృతి వ్యవ సాయం చేస్తూనే వరి పండిస్తున్నానని తెలుగు దేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి మన ఫౌండేషన్ వ్యవస్థాపకులు మన్నేటి వెంకటరెడ్డి అన్నారు. శుక్రవారం తన వ్యవసాయ క్షేత్రంలో స్థానిక విలేకర్లతో మాట్లాడారు. కూటమి ప్రభుత్వం రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో పాలేకర్ విధానాన్ని అనుసరిస్తుందని రాష్ట్రంలోని ప్రతి జిల్లాలో విప్లవాత్మకంగా ఈ విధానాన్ని తీసుకెళ్తున్నామని ఆయన తెలిపారు. పాలేకర్ సూచించిన ప్రకృతి వ్యవసాయ విధానాన్ని రాష్ట్రంలోని ప్రతి రైతు అవగాహన కలగాలని అలా అవగాహన కల్పించే విధంగా ప్రభుత్వం పని చేస్తుందని వ్యవసాయంపై మక్కువతో ఇతర రాష్ట్రంలో ఉన్నప్పటికి సొంత గ్రామానికి వచ్చి ప్రకృతి వ్యవసాయం చేస్తున్నానని తెలిపారు. బయట దొరికే రసాయనాలతో పోల్చుకుంటే ప్రకృతి రసాయనాలతో పంటకు మంచి జరుగుతుందని తద్వారా ఆహారం విష/ల్యం కాకుండా ప్రజలు ఆరోగ్యకరంగా ఉంటారని మంచి దిగుబడి సాధించి రైతులు కూడా అధిక లాభాలు పొందవచ్చని ఆయన సూచించారు. రసాయనాలు వాడితే కొన్ని సంవత్సరాల తర్వాత భూమి తన సహజత్వాన్ని కోల్పోయి ఏ పంట పండని పరిస్థితి ఏర్పడుతుందని ఈ విషయాన్ని రైతులకు పూర్తి స్థాయిలో అవగాహన కల్పించాలని ఆయన సూచించారు. ప్రకృతి వ్యవసాయానికి రైతు సంక్షేమానికి కూటమి ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని ఆయన తెలిపారు. మట్ల లక్ష్మయ్య, బాలిపోయిన రాజా, సురేష్, ఎల్‌పన్ ఎల్ టు ఇన్‌ఛార్జీలు పాల్గొన్నారు.

రసూల్ కుటుంబానికి ఆర్థిక చేయూత

ఉలవపాడు, మార్చి 14, ప్రభాతవార్త ఇటీవల మృతి చెందిన వైసీపీ కార్యకర్త రసూల్ కుటుంబానికి వైఎస్సార్‌టీఏ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు కేశవరపు జాలిరెడ్డి ఆర్థిక చేయూత అందించారు. వైసీపీకి చెందిన రసూల్ తండ్రి ఆరు నెలల క్రితం మృతి చెందారు. మరో నెల గడవకముందే రసూల్ కూడా మృతి చెందాడు. ప్రస్తుతం రసూలన భార్య అనారోగ్యంతో ఉలవపాడులోని శ్రీశ్రీ వైద్యశాలలో ఆపరేషన్‌కి చేరింది. వైఎస్సార్‌టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు జాలిరెడ్డి విషయం తెలుసుకుని రూ.20వేలు ఆర్థిక సాయం అందించారు. ఈ కార్యక్రమంలో వైసీపీ మండల అధ్యక్షులు పోతురాజు, వైస్ ఎంపీపీ ఫజుల్, నియోజకవర్గ యూత్ అధ్యక్షులు నవీన్, వార్డు సభ్యులు రసూల్‌తో పాటు నాయకులు పాల్గొన్నారు